(స్త్రీ పాత్ర లేని నాటకం)

# పంచనామా!!!

## బి.వెంకట్‌రావు
(C.I, భీమవరం)

పాత్రలు:-

1) గుర్నాథం : 25 సం.ల లోపు వయస్సు. లాడ్జి బోయ్. సప్లయర్. యూనిఫాంలో వుంటాడు.

2) అప్పారావు : పోలీసు మీడియేటరు. సుమారు 50 సం.ల వయస్సు. మాటల్లో తూర్పు యాస. కాకీ పాంటు, గళ్ళచొక్కా పాతవి. చత్వారం అద్దాలు.

3) డేవిడ్ రాజు : పోలీసు హెడ్ కానిస్టేబులు. 40 సం.ల వయస్సు. నిదానస్తుడు. యూనిఫాంలో వుంటాడు.

4) PC420 : పోలీసు కానిస్టేబులు. 25 సం.ల వయస్సు. చురుకైనవాడు. యూనిఫాంలో వుంటాడు.

5) కేశవం : ఇతడు శవం. 30 సం.ల వయస్సు. దిగులుగా వుంటాడు.

6) ఫోటోగ్రాఫర్ : 30 సం.ల వయస్సు.

(అదొక స్టార్ హోటలులో కారిడార్. కారిడార్ వెనుక రూమ్ నెం.116 తలుపులు వేసి వుంటాయి. కారిడార్‌లో రూం గోడను చేర్చి ఒక సోఫా, దాని ముందు ఒక టీపాయ్, దానిపై నాలుగయిదు న్యూస్ పేపర్లు వుంటాయి. ఒక మూలకి ఫోన్ పెట్టబడి వుంటుంది. తెర లేచేసరికి కారిడార్‌లో రూం బాయ్ గుర్నాథం గాబరాగా అటూ ఇటూ తిరుగుతుంటాడు)

గుర్నాథం:- ఓరి దేవుడోయ్. ఇప్పుడు నాగతేం కాను బాబోయ్. సుఖంగా మద్రాసు సినీ స్టుడియోలో వుండేవాణ్ణి. సినిమా తారలందరు కళ్ళముందే తిరిగేవాళ్ళు. ఏ రోజు ఖర్చులు ఆ రోజే ఎత్తుకుపోయేవి. జీతంరాళ్ళు నిజంగా రాళ్ళలాగే వుండిపోయేవి. కానేం లాభం, ఆ సరదా ఎన్నాళ్ళుంది కనక, ఒంటరిగా వున్న ముసలి ముండా తల్లి కోసం అని నిక్షేపంలాంటి ఉద్యోగం వదిలేసి సొంత వూరని ఇక్కడికి తగలడి ఈ హోటల్లో చేరేనా? జరిగిన నాలుగు రోజులు బాగానే జరిగాయ్. కాని ఈ రోజే నా ఖర్మ ఇలా కాలింది. ఈ రూం నెంబరు 116 నిన్న మధ్యాహ్నం దిగిన కేశవం వచ్చినకాడి నుండి తాత ముల్లేదో పోయిందన్నట్టు తెగ ఫీలింగ్‌లు ఇస్తూ, అర్థరాత్రి వరకూ అరగంటరగంటకు కాఫీ, టీలు తాగి, తర్వాత ఎప్పుడు... ఎప్పుడు ఉరేసుకు చచ్చాడో ఏమో! ప్రొద్దుటే బెడ్‌కాఫీ, న్యూస్ పేపర్ సర్వ్ ఇద్దామని వెళ్ళేసరికి ఫేన్‌కి ఉరేసుకొని శవం అయిపోయాడు కేశవం. మరి కాళ్ళు మంచం మీద క్లియర్‌గా ఆనుకొని వున్నాయి. (తలుపులు కొంచెం తెరచి రూం నెం.116 లోకి తొంగి చూస్తాడు) కాళ్ళు క్రిందే ఆని వున్నాయి. తాడు పెద్దదయిందా లేక శవం బరువుకి సాగిందా? ఏదయితేనేం శవం సంగతి మేనేజరుకి చెప్పితే, తనకు శవాలంటే భయం అని ఆ పోలీసు రిపోర్టు ఏదో నా చేతనే ఇప్పించాడు. పోలీసోళ్ళు వాళ్ళ రాతకోతల్లో వాళ్ళుండి నన్ను మాత్రం శవం దగ్గిరే వుండమన్నారు. రిపోర్టు ఇచ్చి రెండు గంటలయింది. ఇంకా పోలీసులు రాలేదు. నాకీ శవం సేవ ఎపటివరకో? ఓరి భగవంతుడా (తల పట్టుకొంటాడు)

(గుర్నాథం శోకాలుపెడుతూ రూం నెంబరు 116 ముందు కారిడార్లో అటు ఇటు తిరుగుతూంటాడు. మధ్య మధ్య కారిడార్లోంచి రూం నెం.116 తెరచి లోపల వున్న శవాన్ని బయట నుంచే చూస్తుంటాడు.)

(కారిడార్లోకి స్టేజికి ఎడమ ప్రక్కనుండి మీడియేటరు అప్పారావు ప్రవేశిస్తాడు)

అప్పారావు:- ఎవరిక్కడ-? ఆ .... (గుర్నాథంని చూసి) ఎవర్నువ్వు...? హోటలు కామధేను రూం నెంబరు 116 ఇదేనా...?

గుర్నాథం:- నేను రూం బోయ్ గుర్నాథంనండి. మీరు అడిగిన హోటలు రూం నెంబరు ఇదేనండి... (నసిగి) శవం లోపలుందండి...

అప్పారావు:- ఆయ్ .... శవం గురించి ఎవరడిగారు? నేనెవర్నో తెలుసా??

గుర్నాథం:- (వినయంగా) తెలీదండి.

అప్పారావు:- (కొంచెం గర్వంగా) ఎవర్ననుకొంటున్నావ్?

గుర్నాథం:- (అప్పారావుని ఎగాదిగా చూసి) సి.ఐ.డి. ఆఫీసరనుకొంటున్నానండి... కరెక్టేనాండి?

అప్పారావు:- అఫ్‌కోర్సు..... కొంతవరకు. నేను సి.ఐ.డి. ఆఫీసర్ని అయితే కాదుగాని అంతకంటే ఎక్కువ. పోలీసులకి బాగా కావలసినవాణ్ణి. పోలీసు మీడియేటర్ని. మీడియేటరు అప్పారావు అంటే ఈ ఊళ్ళో తెలీనోళ్ళు లేరు... నువ్వు ఊరికి కొత్తా?

గుర్నాథం:- కాదండి... సొంత వూరే ఇదండి!

అప్పారావు:- మరి... మరి నా గురించి తెలీకపోవడం ఏంటి ఆశ్చర్యం... ఈ వూళ్ళో వున్న నాలుగు పోలీసు స్టేషన్లలో ఎవర్నడిగినా చెప్తారే?

గుర్నాథం:- నాకు ఎప్పుడు పోలీసులతో పని పడలేదండి. ఎప్పుడో చిన్నప్పుడు లైటు లేకుండా రెండో ఆట సినిమా నుంచి వస్తుంటే ఓ పోలీసు మాత్రం నా సైకిలు పట్టుకున్నాడండి....

అప్పారావు:- పట్టుకొని?

గుర్నాథం:- తర్వాత వదిలేశాడండి.

అప్పారావు:– తర్వాత అంటే... అయిదో... పదో చదివించాక!

గుర్నాథం:– ఛ... ఛ... అదేం కాదండి. మా ఇంటి ప్రక్కన ఓ పోలీసాయన వుండేవోడండి. ఆయన్ని పోలీసు పిల్లలందరు మామా మామా అనేవారండి. అప్పుడు నేను మామ... మామ ఇంకెప్పుడు ఎక్కనన్నానండి. అంతేనండి నేసూ పోలీసోళ్ళ పిల్లోడ్ననుకొని పోరా ఫో అని వదిలేశాడండి.

అప్పారావు:– అయితే అతను వెంకటస్వామి కాదన్న మాట!

గుర్నాథం– వెంకటస్వామి ఎవరండి?

అప్పారావు:– వెంకటస్వామి అని ఓ హెడ్ కానిస్టేబులుగారుండేవాడులే. ఆయన మొహాన్ని ఆఏడుకొండలవాడికున్నంత నామాలుండేవి. ఆయన్ని నామాల ఏడ్డుగారు అని కూడా అనేవారు. ఆ బాబునోట్లో ఎప్పుడు జానెడు చుట్ట ఎలిగేది. గుప్పు గుప్పు మని పొగ రైలింజనులాగ. ఆయన్ని ఎవడన్నా మామా అంటే అరికాలు మంట నెత్తికెక్కిపోయేది ఆ బాబుకి. ఓసారి ఏమయిందో తెలుసా? ఆ బాబు ట్రాఫిక్‌లో వున్నప్పుడు నలుగురైదుగురు కాలేజి స్టూడెంట్లు ఆయన్ని ఏలాకోలం సెయ్యాలని చుట్టూ చేరి మామా



మామా పిల్లనివ్వవా అన్నారు.

గుర్నాథం:– ఆ నలుగురూనా?

అప్పారావు:– ఆ ... ఆ నలుగురూనూ....

గుర్నాథం:– అప్పుడు ఆయనేమన్నాడు...?

అప్పారావు:– మహా శాంతంగా చుట్ట దమ్ములాగి... ఒరేయ్ అబ్బాయిలూ ముందుగా ఎవడప్పని నాకు అప్పగిస్తాడో ఆడికే పిల్లనిస్తానన్నాడు. మరక్కడ ఒక్కడుంటే ఒట్టు.

గుర్నాథం:– అబ్బా... గడుసుపిండంలాగున్నాడే?

అప్పారావు:– మరేటి పాత పోలీసంటే. ఇప్పుడోళ్ళు వున్నారు మరి. సైకిలుట్రాప్‌కని ఎల్లి సొంత సైకిళ్ళు పోగొట్టుకున్నవాళ్ళు. అందుకే నేను సైకిలుట్రాప్‌కి ఎవరైనా ఎల్తుంటే వున్న వస్త్రాల మాట దేవుడెరుగు వున్న వస్త్రాలు పోగొట్టుకోకండి అని సలహా ఇచ్చి మరీ పంపుతాను.

గుర్నాథం:– (అనుమానంగా) ఇంతకి తమరెవరో నాకు సరిగా బోధపడలేదండి. మీడియేటరు అంటే సినిమా ఫీల్డులో అనే బ్రోకరాండి...

అప్పారావు:– ఛ.... ఛ... బ్రోకరా .... (ఇబ్బందిగా మొహం పెట్టి) మీడియేటరు అంటే మధ్యవర్తి అన్న మాట... పోలీసోళ్ళు, కేసుల్లో జప్తు చేసుకొనే అంటే దరియాప్తు కోసం వశపరచుకొనే ప్రతి వస్తువుని ఫలానా టైమ్‌కి ఫలానా తారీఖున, ఫలానా స్థలంలో, ఫలానా వ్యక్తి నుంచి ఫలానా వస్తువుని ఫలానా కేసులో ఫలానా ఎస్.ఐ.గారునా ఎదుట వశపరచుకున్నారు అని మధ్యవర్తి రిపోర్టు రాసే ఓడే మీడియేటరంటే... అలా రాయడం మాత్రమే కాదు... అలా జరిగినా, జరక్కపోయినా మధ్యవర్తి రిపోర్టులో రాసింది రాసినట్లుగానే అక్షరం పొల్లు పోకుండా జరిగింది అని దేవుడి మీద ప్రమాణం చేసి కోర్టులో ఢంకా భజాయించి చెప్పడం (గర్వంగా) మన మధ్యవర్తులు చేసే పని! అఫ్‌కోర్స్ సీజరు ఎక్కడ జరిగినా రాతకోతలు జరిగేది పోలీసు స్టేషన్‌లోనే కాని చట్టప్రకారం అలా జరగడాన్కి వీల్లేదు కాబట్టి, నేరస్థలంలోనో, ముద్దాయి ఇంటిలోనో, మరో చోటో, మరో చోటో అక్కడ వానొచ్చినా, వరదొచ్చినా మధ్యవర్తి రిపోర్టు రాసేం, వస్తువుని వశపరచుకున్నాం అని కోర్టులో తెగేసి దేవుడి మీద ప్రమాణం చేసి చెప్పడం...

గుర్నాథం:– మరి దేవుడి మీద ప్రమాణం చేసి అబద్దం చెప్పడం తప్పు కాదాండి.

అప్పారావు:– ఎంత మాత్రం కాదు. ఎందుకంటే కోర్టులో కేసు నిలబడాలి కనుక. న్యాయదేవత బొమ్మ నెప్పుడైనా చూసావా? కళ్ళకు గంతలు కట్టి వుంటాయి. మనం నిజంగా నేరస్తుల్ని తీసికెళ్ళినా ఆమె చూళ్ళేదు, వినడం తప్ప. అందుకనిమన కళ్ళ ఎదుట జరిగింది కోర్టుల్లో పనికిరాదు. కాబట్టి

చట్టానికి వినసొంపుగా వుండే భాషలో జరిగింది చెప్పడం మన ధర్మం. అందుకనే (వ్యంగ్యంగా) ధర్మం ఇలా నాలుగు పాదాలా నడుస్తున్నది.... ఇంతకి ఈ మధ్యవర్తేటి. .. పోలీసేటి... కేసేటి... కోర్టేటి.... ధర్మం ఏటి అని నీకు అనుమానం రావాలే?

గుర్నాథం:- (అమాయకంగా) వచ్చిందండి.

అప్పారావు:- వచ్చిందా... ఏది ఓ సిగరెట్టుంటే ఇలా ఇవ్వు. (గుర్నాథం సిగరెట్టిస్తాడు. అప్పారావు వెలిగించి విలాసంగా పొగ వదుల్తూ) ఇప్పుడు చెవు లాసు చూడు. ధర్మక్షేత్రం అయిన కురుక్షేత్రంలాంటి కోర్టులో అధర్మం మీద పోరాడే అర్జునుడు పోలీసైతే... ఈ మీడియేటరు సాక్షాత్తు శ్రీకృష్ణపర మాత్ముడు...

గుర్నాథం:- మరి కౌరవులండి...

అప్పారావు:- (టకీమని) డిఫెన్స్ ప్లీడర్లు.

(ఇంతలో ఫోన్ మ్రోగుతుంది. గుర్నాథం వెళ్ళి ఫోన్ ఎత్తుతాడు.)

గుర్నాథం:- అలో ఏడ్డుగారండి... ఇంకా రాలేదండి... వస్తే ఏం చెప్పమం టారు... సరిగ్గా వినపడ్డం లేదండి. ... ఆ.... డి.ఐ.జి.గారు రేపొస్తారా?... గెస్ట్ హవుస్... గెస్ట్ హవుస్ బుక్ చేయాలంటారా... అలాగేండి... రాగానే



అంకితం

మనిషి కరుకు

మనసు వెన్న

మా నాయకుడు

డి.టి.నాయక్ గారికి

— రచయిత

చెప్తాను (ఫోన్ పెట్టేస్తాడు.) అప్పారావు:- అన్నన్న .... మాటల్లోపడి వచ్చినపనే మర్చిపోయాను. ఇంతకీ శవం ఎక్కడుంది?

(జేబులోంచి ఎఫ్.ఐ.ఆర్. కాపీ తీసి చదువుతాడు)

మహారాజశ్రీ టూ టవున్ ఎస్.ఐ.గారి దివ్య సముఖమునకు హోటలు కామ ధేనులో రూం బాయ్‌గా పనిచేస్తున్న గండికోట గుర్నాథం వ్రాసుకున్న రిపోర్టు విన్నపములు.

అయ్యా! .... నిన్న అనగా ది.10-3-91 మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో మా హోటలు రూం నెంబరు 116లో కె. కేశవం అనే గోపాలపురం వాస్తవ్యుడు దిగి అర్థరాత్రి వరకు కాఫీ, టీలు త్రాగాడు. నేనే సర్వ్ చేసాను. తిరిగి ఈ దినం అనగా 11-3-91 ఉదయం ఆరుగంటల ప్రాంతంలో నేను బెడ్ కాఫీ, న్యూస్ పేపరు ఇవ్వడానికి వెళ్తే సదరు కేశవం మెడకు నైలాన్ త్రాడుతో ఉరిపోసుకొని సీలింగ్ ఫ్యాన్‌కి వ్రేలాడుతున్నాడు. కాళ్ళు రెండూ మంచం మీద ఆన్చి వున్నాయి. గదిలో టేబుల్ మీద తన చావుకి ఎవ్వరూ కారణం కాదని పోలీసువార్కి ఒక ఉత్తరం. హోటలుకి చెడ్డపేరు వస్తున్నందుకు క్షమించమని హోటలు మేనేజ్‌మెంటువార్కి ఒక ఉత్తరం కేశవంగారు రాసిన ఒక ఉత్తరం వున్నాయి. తగిన చర్యకై వాటిని గూడా ఈ రిపోర్టుతో సమర్పించుకుంటున్నాను.

ఇట్లు
తమ విధేయుడు
గండికోట గుర్నాథం వ్రాలు

(అప్పారావు ఎఫ్.ఐ.ఆర్. సాంతం చదివి, మడచి జేబులో పెట్టుకొంటాడు) ఇంతకి శవం ఎక్కడ?... మంచం ఎక్కడ?... సీలింగ్ ఫ్యాన్ ఎక్కడ...?

గుర్నాథం:- (రూం నెంబరు 116 తలుపు తెరుస్తూ) అయ్యా! ఇదిగోండి లోపల.

(అప్పారావు ముక్కుకి జేబు రుమాలు అడ్డుపెట్టుకొని వెళ్తాడు. ఇంతలో ఫోన్ మ్రోగుతుంది. గుర్నాథం ఎత్తుతాడు)

గుర్నాథం:- (ఫోన్‌లో) హల్లో ... పోలీసు స్టేషన్ నుండాండి. ఏడ్డుగారు ఇంకా రాలేదండి... వస్తే ఏం చెప్పమంటారు... చెప్పండి... హల్లో... ఏంటి డి.ఐ.జి.గారు ఫామిలీతో వస్తున్నారా...? రెండు సూట్లు బుక్ చెయ్యమని సి.ఐ.గారు చెప్పారా... అలాగేండి ఏడ్డుగారు వచ్చిన వెంటనే చెపుతాను... నేనెవర్నా... ప్రొద్దుట ఎనిమిది గంటలకి స్టేషన్‌కి వచ్చి కామధేను హోటల్లో ఆత్మహత్య జరిగిందని రిపోర్టు ఇచ్చిన రూం బోయ్ గుర్నాథాన్ని... అలాగే... అలాగే... తప్పకుండా. .. రెండుసార్లు స్టేషన్ నుండి డబ్బా రైటరుగారు ఫోన్ చేసారని చెపుతానండి... తప్పకుండా ఏడ్డుగారు వచ్చిన వెంటనే చెపుతానండి. (ఫోన్ పెట్టేస్తాడు)

గుర్నాథం:- ఈ ఏడ్డుగారు ఇక్కడకని చెప్పి స్టేషన్ నుండి బయలుదేరి ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో ఏమో! గంటలు గడుస్తున్నా ఇంకా ఇక్కడికి రాలేదు. అప్పడే ఆయనగారి గురించి రెండో ఫోన్. ఎప్పడొస్తాడో ఏమిటో? ఇలా శవంతో నేనెంత సేపు వుండాలో ఏమిటో. చావగా చావగా ఈ మహానుభావుడు నా డ్యూటీలోనే చావాలా? ఇటువంటి పరిస్థితి ఎప్పడూ రాలేదు. అంతా కొత్త కొత్తగా వుందిరా దేవుడోయ్... అన్నట్టు ఈ మీడియే టరు ఏం చేస్తున్నాడబ్బా లోపల (నెమ్మదిగా రూం నెం.116 వద్దకి వెళ్ళి లోపలికి చూడాలని తలుపు తోస్తాడు. లోపల నుండి అప్పారావు విసురుగా వస్తాడు. అనుకోకుండా ఒకరి నొకరు ఎదురుపడటం వల్ల భయపడి వాళ్ళ వాళ్ళ గుండెల మీద వాళ్ళు థూ... థూ... అని ఊసుకుంటారు)

అప్పారావు:- అంత భయం వున్నవాడివి మర్డరెందుకు చేసావ్. (అప్పారావు చేతిలో ఏవో కాగితాలు వుంటాయి)

గుర్నాథం:- (ఉలిక్కిపడి) అయ్యబాబోయ్! నేను మర్డర్ చెయ్యడం ఏమి టండి?

అప్పారావు:- మరి నువ్వు చెయ్యకపోతే నేను చేసానా?

గుర్నాథం:- (రెండుచేతులు నెత్తిన పెట్టుకొని) అయ్యబాబోయ్ నేనెందుకు మర్డర్ చేస్తానండి. ఆయనగారెవరో నాకు తెలియదు. నేనెవర్నో ఆయనగారికి తెలియదు. అటువంటప్పడు ఆయన్ని నేనెందుకు మర్డర్ చేస్తానండి?

అప్పారావు: మర్డర్ చెయ్యడానికి ఒకరి కొకరు తెలిసుండాలని రూలేం లేదు. ఇది మర్డర్ ఫర్ గెయిన్!

గుర్నాథం: (తెల్లబోయి)అంటే...?

అప్పారావు: అంటే...డబ్బు కోసం హత్య. ఇందులో హతుడు హంతకుడిని, హంతకుడు హతుడికి తెలియాలని రూలేం లేదు. కేవలం డబ్బు దస్కం, నగ నట్రా కోసం చేసిన హత్య. లోపల అంతా క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షించి పరిశోధించాను. కేశవంకి సంబంధించిన సూట్‌కేసులో కనీసం అయిదు పైసలు లేవు...చేతిలో చిల్లి గవ్వ లేనివాడు స్టార్ హోటలులో ఎలా దిగుతాడు. ఇది ఖచ్చితంగా మర్డర్ ఫర్ గెయిన్!

గుర్నాథం: అయ్య బాబోయ్ అలాగంటారేంటండి. శవం అయిన ఈ కేశవం నిన్న మధ్యాహ్నం 250 రూపాయలు కౌంటర్లో డిపాజిట్టు చేసాడండి...

అప్పారావు: రోజుకి డబుల్ రూం అద్దెంత?

గుర్నాథం: రెండొందలండి...

అప్పారావు: మరి రెండొందల యాభై ఎందుకు డిపాజిట్టు చేసాడు?

గుర్నాథం: ఆ సంగతి నాకేం తెల్సండి. అతనిష్టం. రెండొందలే డిపాజిట్టు

చేస్తాడో...రెండు వేలే డిపాజిట్టు చేస్తాడో మనకి చెప్పి చేస్తారేంటండి?

అప్పారావు: ఆ...రెండు వేలా....? అయితే చాలా డబ్బున్న వాడేనన్నమాట...

గుర్నాథం: అయ్యబాబోయ్...రెండు వేలేటండి?

అప్పారావు: నువ్వేనా అన్నావ్, రెండు వేలని...

గుర్నాథం: అయ్యబాబోయ్ అది కాదండి...మాట వరసకి అన్నాను.

అప్పారావు: మాట వరస, వరస అంటావేంటి, నేనేమన్నా నీ బావనా మావనా ఏలాకోలం పట్టించడాన్కి. ఇదేమన్న ఆషామాషి కేసనుకున్నావా? గ్రేట్ క్రైం, మర్డర్...మర్డర్ ఫర్ గెయిన్...

(హెడ్ కానిస్టేబులు డేవిడ్ రాజు ప్రవేశిస్తాడు)

డేవిడ్ రాజు: (కంగారుగా) ఎక్కడ మర్డర్...ఎక్కడ...ఎక్కడేటి...ఇక్కడే...ఇదిగో గదిలో శవం వుంది. (గుర్నాథం చూపిస్తూ) ఇదిగో ఇతనే ముద్దాయి.

గుర్నాథం: అయ్యబాబోయ్. నన్ను అంటారు ఏమిటండి?

డే.రా: (గుర్నాథంని చూసి) ఇతనేనా ఎక్యూజ్డ్? (అప్పారావుతో) ఇతనే ఈ కేసులో కంప్లయినెంట్. అయినా ఈ కేసు 302 ఐ.పి.సి. కాదు...174 సి ఆర్ పి సి...

అప్పారావు: అదేనయ్యా బాబు. ఎన్ని 174లు, 302లుగా ఆల్టర్ అవ్వలేదు. ఎంతమంది ఫిర్యాదీలు ముద్దాయిలు అవ్వలేదు? తొండ ముదిరితే ఊసరవెల్లి...అంతే.

డే.రా: అయితే ఇది మర్డర్ కేసా? మరయితే ఇన్వెస్టిగేషన్కి ఇన్స్పెక్టరుగారు రావాలి. సెక్షన్ ఆల్టరుచేసి ఎక్స్ప్రెస్ ఎఫ్.ఐ.ఆర్. పంపడానికి మరి ఆధారం కావాలే...?

అప్పారావు: ఆధారం ఏమిటి...ఇన్వెస్టిగేషన్లో సర్కమ్స్టన్షియల్ ఎవిడెన్స్ ... నువ్వు కంగారు పడకు డేవిడ్ రాజూ...నేను లేనూ....(అప్పారావు హెడ్ కానిస్టేబులుని ఓ మూలకి తీసికెళ్ళి రహస్యం చెపుతున్నట్టుగా, స్టార్ హోటల్లో అనుమానాస్పదమైన చావు. ఉరి తీసుకున్నాడు అన్న మనిషి కాళ్ళు మంచం మీద నిక్షేపంలా అన్ని వున్నాయి. రుజువులు దొరికే వరకు అంతా అనుమానమే. ఈ రూంబోయ్గాడ్ని కాస్త గట్టిగా డబాయిస్తే ఏదైనా క్లూ రాల్తాది దాన్ని పట్టుకొని కొంచెం సాగదీసామా...స్టార్ హోటలు ప్రొప్రయిటర్...ఎంతయినా రాల్తాది...

డే.రా: ఛ....ఛ....అసలు కేసేమిటో విచారించకుండా మర్డర్ గాడిదగుడ్డు అంటావేమిటయ్యా ( విసుగ్గా) ప్రొప్రయిటర్కి డబ్బుంటే 174 కేసు 302 అవుద్దా!

అప్పారావు: అవ్వదు...అయిందన్నట్టు హడావిడి చేస్తే ఏదో ఆ ప్రొప్రయిటర్ దిగొస్తాడు. (లంచం వస్తుందని అర్థం వచ్చేలా సైగ చేస్తాడు)

డే.రా: ఛీ...ఛీ...అటువంటి వెధవ సంపాదనకి చేతులు చాచబట్టే ఈనాడు పోలీసు ఇమేజ్ ఇలా తగలడింది. కొంత మంది పడే కక్కుర్తి మొత్తం డిపార్ట్మెంట్ మీద రిఫ్లెక్ట్ అవుతుంది. అయినా అసలు శవాన్ని చూడకుండానే (గదిలోకి వెళ్ళబోతే అప్పారావు అవుతాడు)

అప్పారావు: నువ్వేం చూడక్కర్లేదు డేవిడ్ రాజు. శవాన్ని నేర స్థలాన్ని క్షుణ్ణంగా చూసాను. శవ పంచాయతీలో రావాల్సిన అన్ని కాలాల మేటరు మన బుర్రలో పదిలంగా వుంది...

డే.రా: ముందు నన్నెళ్ళి శవాన్ని చూడనివ్వయ్యా...

అప్పారావు: అక్కరలేదు. మేటరు నా బ్రెయిన్లో వుందని చెప్పాను కదా

డే.రా: మేటరు నీ బ్రెయిన్లో వుందో మునిసిపల్ డ్రెయిన్లో వుందో నాకనవసరం. శవాన్ని, నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించనిదే నేను దర్యాప్తుగాని, శవ పంచాయతిగాని మొదలుపెట్టను. నా పద్ధతి అంతే (గుర్నాథంతో) మీ ప్రొప్రయిటర్ మానేజరు ఇక్కడకు రాకపోతే రాకపోయారుగాని శవాన్ని గవర్నమెంటు ఆసుపత్రికి మెడికల్ పరీక్షకి పంపాలి. బండి ఎరేంజ్ చెయ్యమను. శవాన్ని భద్రపరచడానికి అయిదు సీసాలు ఎరేంజ్ చెయ్యమను...

అప్పారావు: (మధ్యలో అందుకొని గుర్నాథంతో) ఓయ్...అలాగే ఓ అగరువత్తుల కట్ట...మంచి స్ప్రే...మంచి సెంటు కూడా తీసుకురా. శవం కంపు కొడతది.

గుర్నాథం: (వాళ్ళ మాటలు విని అలాగే అని వెళ్తూ) అయ్యా హెడ్డుగారు డి.ఐ.జి.గారు ఎవరో వస్తారటండి గెస్ట్హవుస్ రిజర్వు చెయ్యాలని స్టేషన్ నుండి డబ్బా రైటరుగారు రెండుసార్లు ఫోన్ చేసి తమకి సంగతి అర్జంటుగా చెప్పమన్నారండి...

డే.రా: మరి ఇవ్వడా నువ్వు చెప్పడం...


గుర్నాథం: (అప్పారావుని చూపిస్తూ) ఈయన చెప్పనిస్తే కదండి. ఇదేదో మర్డరు...అదేదో నేనే చేసానని గుండెలు అదరగొట్టేస్తుంటే...(వెళ్ళిపోతాడు)

అప్పారావు: నేను అదరగొట్టానా? నాకున్న అనుమానాలు నాకున్నాయ్.

డే.రా: (విసుగ్గా) ఉండవయ్యా! నువ్వు నీ అనుమానాలు, ముందు స్టేషన్కి ఫోనుచేసి సంగతి కనుక్కోని.

(హెడ్ కానిస్టేబులు ఫోన్లో స్టేషన్కి మాట్లాడతాడు)

హల్లో...ఎవరూ...ఆ చెప్ప 106...ఎవరు డి.ఐ.జి.గారు వస్తున్నారా...గెస్ట్ హవుస్ పెట్టాలా... ప్రొద్దుటే సి.ఐ.గారు చెప్పారు కదా...ఆ...ఆర్ అండ్ బిలో పెట్టానయ్యా సూట్ నెం.2....అన్నీ కనుక్కొనే ఇక్కడకు వచ్చాను. ...నా




కూడా తీసి కొచ్చిన PC420గాడు నిజంగా నెంబరు వీడి గుణం చూసి ఇచ్చారేమో...రిజర్వేషన్ కాగితాలు సర్కిలు ఆఫీసులో ఇచ్చి రమ్మంటే ఇప్పటి కొచ్చి ఇచ్చి వచ్చాడు కాదు. రిజర్వేషన్ అయిందని నువ్వే సి.ఐ. గారితో చెప్పి ఈ 420 గాడు అక్కడ తగలడ్డాడేమో ఇక్కడకొచ్చేయమను. ఇంక్వెస్ట్ చేసి మరి శవాన్ని ఆడి కూడానే కదా ఆసుపత్రికి కోతకి పంపాలి. తొందరగా రమ్మను. ఇంక్వెస్ట్ మొదలు పెట్టేస్తాను. (ఫోన్ పెట్టేస్తాడు)

అప్పారావు: ఏంటి దర్యాప్తుకి ఒక్కడే వచ్చాడు అనుకొంటున్నాను.

డే.రా: కేసు శవానికి సంబంధించింది అయితే ఒక్కడినే ఎలా వస్తాను. పోస్టుమార్టంకి శవంతో కూడా కానిస్టేబులు వెళ్ళాలి కదా! ఇదేమన్నా కొట్టుకున్న కేసా? తిట్టుకున్న కేసా? ఏ సస్పీషియస్ డెత్....అనుమానాస్పదమైన మరణం...

అప్పారావు: కాసేపు మర్డరనవయ్యా...కనీసం మర్డరేమో అన్న అనుమానం వుందని అనవయ్యా! ప్రొప్రయిటర్గారు దిగొస్తాడు.

డే.రా: ఏది ఏమనడానికయినా ముందు నేను శవాన్ని చూడాలి.

అప్పారావు: మొత్తం నేను చూసేసానుగా. ఇంక నువ్వెందుకు చూడ్డం?

డే.రా: అదేం కుదర్దు. నేను ప్రతీది పర్సనల్గా చూడాల్సిందే. అయినా

## నెలలు నిండేదాకా –

నెలనెలా నా శరీరాన్ని భాగభాగంగా పంచుకుని రూపుదిద్దుకుంటావు నువ్వు
నోటిద్వారా గెడ్డని మింగినట్లు మొదలై
నన్ను వికారవు ప్రపంచం వెంట కుదిపి కుదిపి
తమాషాగా లోపల్లోపలే ఉదరకుడ్యాల మీద మెత్తని బాక్సింగ్ చేస్తూ
ఉండుండీ నీటి గుర్రంలా గింగిరాలు కొడ్తూ
నిండు నిండుగా నా ఒళ్ళంతా భారమై
నా ప్రపంచంలోకి సుదీర్ఘంగా అడుగు పెడ్తావు నువ్వు
నిన్నా మొన్నటి నా శైశవాన్ని తుడిచి నువ్వు శిశుత్వాన్ని అందుకుంటావు

నా చిన్నారి పాపాయీ!
నా కళ్ళల్లోకి మెత్తటి నవ్వు విసిరి
అమాయకంగా రెప్పలు విప్పతావు నువ్వు
పుట్టిందే మొదలు నా పేరు నేర్చేసుకుని
మాటిమాటికీ నన్ను మాతృత్వపు క్షీరామృతంలో ముంచుతావు నువ్వు
నా చూపుడు వేళ్ళందుకుని కొత్త వ్యాయామాలు మొదలెడతావు
వంగలేనితనాన్నీ, మోకాటినెప్పుల్నీ, వివరించలేని నిస్సత్తువనీ
భవిష్యదానందం కోసం సంతోషంగా భరిస్తున్నా –
వెలుతురు ఫోబియా నించి
తట్టుకోలేని వాసనల నించి
సహించని జీర్ణాశయపు వెనకతోపునించి
నిన్నందుకోవడం కోసం ధైర్యాన్ని తెచ్చుకుంటున్నా –

ప్రాణాలన్నీ ఒక్క ప్రాణి కోసమే తపించిపోతాయి
కొత్తబంధాన్ని గుండె గదుల్నిండా ఉక్కిరిబిక్కిరిగా నింపుకుంటుంది
మాటిమాటికీ ఒకో స్వప్నం
మస్తిష్కానికి మధుర ఊహల్ని నేర్పుతుంది

ఆకలేస్తే చాలు పొట్టలోంచి తట్టితట్టి అల్లిపోతావు
బాధపడితే ప్రశ్నార్థకంగా ముద్దయి ముడుచుకుపోతావు భయంతో
శరీరాన్ని భాషగా మార్చుకుని శాయశక్తులా నిశ్శబ్ద సంభాషణలు చేస్తావు
నా చిట్టి పాపాయీ!
భయంగా లేదూ??
ఒంటరిగా గదిలో బంధించినట్టు
అంధకారంగా – ఊపిరి సలపనట్టుగా లేదూ?!
ఏ అవస్థలోంచి నీ సర్వం సిద్ధమవుతూందో తెలీదు కదూ!
ఒక సుషుప్తినించి ఎప్పటికి మేల్కొంటావో ఆలోచించవు కదూ!
నిన్ను సురక్షితంగా మోసి, చేతుల్లోకి తెచ్చుకోవడమే నా ధ్యేయం
నీ నిమిష నిమిషాన్ని ఆప్యాయంగా జ్ఞప్తి చేసుకోవడమే నా లక్ష్యం
నీ కాలంలో గతాన్ని, మంచి వర్తమానాన్ని, భవిష్యత్తులో గతించిపోయే
జీవిని అయ్యేందుకు సిద్ధపడడమే ఇష్టడంతా నాకు –
సుమధుర ఊహాలోకంలో గ్రీష్మాన్ని సంతసంగా తలవంచడమే ఇష్టడంతా

– కె.గీత

ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ నువ్వా...నేనా?

అప్పారావు: ఐ.ఓ. నువ్వేగాని మరి నేను పంచాయతీదారుణ్ణి కదా నాకు బోలెడు రెస్పాన్సిబులిటీ వుంది.

డే.రా: నువ్వు పంచాయతీదారుడివా...? కుదర్దు...స్టాకు మీడియేటర్లు కుదర్దు అని పై అధికార్ల నుండి మాకు ఎన్ని మెమోలొచ్చాయో తెల్సా? నువ్విక్కడే వుండు. ఫోన్ ఏవన్నా వస్తే ఎత్తు. నేను లోపలికి వెళ్ళి శవాన్ని చూసొస్తాను. ఈలోగా PC420గాడొస్తే లోపలికి పంపు. ఎస్సై వెనక మోటారు సైకిలు ఎక్కి ఏడి మీద వాడి మీద చాడీలు చెప్పడం చెవి కొరకడం అనుకొంటున్నాడు పోలీసు ఉద్యోగం అంటే...ఎస్.ఐ.గారు ఇంటెలిజెన్స్ ట్రయినింగ్ వెళ్ళారు కదా. వాడి పని పట్టి శవాన్ని అప్పగిద్దాం. అది ఈ కేసులో తీసికొస్తూ...దార్లో R & B TB D. I.G. గార్కి బుక్‌చేసి... రిజర్వేషన్ కాగితాలు సర్కిలు ఆఫీసులో ఇచ్చి రారా అన్నా...అంతే...మా డిపార్టుమెంటులో బుద్ధికి తగ్గ నెంబరు ఇస్తారో ఏమో కాని ఈ 420 గాడిది నెంబరుకి తగ్గ బుద్ధి. ఇంకా ఇక్కడికి తగలడలేదు చూడు (శవం వున్న గదిలోకి వెళతాడు)

అప్పారావు: (అయోమయంగా) ఎల్తా ఎల్తా బాంబు పేల్చేడేవిటి? స్టాకు మీడియేటర్లు వద్దని పై నుండి మెమోలు వస్తున్నాయి. మెమోలు ఇచ్చే బాబులికి తెలుసేటి ఇక్కడి ప్రాక్టికల్ డిఫికల్టీస్...ప్రతి కేసుకి ఫ్రెష్ మీడియేటరు ఎక్కడి నుండి వస్తాడు? అసలే ఇది ఫైవ్‌స్టారు హోటలు...ఇంత జరిగినా ఇక్కడికి ప్రొప్రయిటర్ రాలేదంటే శుద్ధ భయస్తుడని తేలిపోయింది...కాసేపు ఇది మర్డరేమో అని నసిగామంటే...ఫలితం బాగానే వుంటుంది...అయినా ఇది ఆత్మహత్య అని రూఢీగా తెల్సిపోయినా ఫైవ్‌స్టార్ హోటలు గదా...శవాన్ని తొందరగా డిస్పాచ్ చెయ్యాలంటారు. లేటయితే హోటలు రెప్యుటేషన్ దెబ్బతింటుంది. (ఆలోచించి) అంతా చెకా బికీ...ఆనక బాగానే వుంటది ఈ ఏడ్డు బాబు పంచాయతీదారుగా పెట్టకుంటే ఇటువంటి అవకాశం వచ్చినప్పుడు నన్ను స్టాక్ మీడియేటరు అని తోసేస్తే రేపు దిక్కుమాలిన శవం వచ్చినప్పుడు నేనే కదా రావాలి. మరి పోలీసోళ్ళకి కూడా నేనేగా దిక్కు. అసలు గట్టిగా లాగితే ఈ కేసులో చాలా మిస్టరీ వుంది. కాళ్ళు మంచం మీద భేషుగ్గా ఆన్చి వుంటే ఉరి ఎలాగ వేసుకొంటాడు. (పచార్లు చేస్తూ) పెద్ద కూతురు పురిటికి రెండో కూతురు మనుగుడుపుకి వచ్చారు. ఇంట్లో వస్తువులు నిండుకున్నాయి. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఏదో ఫైవ్ స్టార్ బేరం తగిలింది అనుకొంటే ఈ ఏడ్డు స్టాకు మీడియేటరు నంటాడు...ఏంటి గతి?...

గురునాధం: (ప్రవేశిస్తూ) ఇదిగోండి అగరొత్తులు, సెంటు, స్ప్రే. చాప కొబ్బరి తాడు. బాటిల్స్ కూడా రడీ...అన్నట్టు ఏడ్డుగారు ఏరండి...?

అప్పారావు: గదిలో ఉన్నారుగాని...ఏది...ఆ స్ప్రే ఇలాగ ఇవ్వు. సెంటు సీసా కూడా (రెండూ లాక్కొని జేబులో పెట్టుకొంటాడు) చాప, తాడు అలా మూలన పెట్టి, అగరు వత్తులు లోపల వెలిగించు.

గుర్నాధం: సెంటు ఇలాగ ఇవ్వండి. లోపల శవం వాసన...

అప్పారావు: శవానికి సెంటేమిటయ్యా! బతికున్న వాళ్ళకుగాని! ఇలా జేబు రుమాలుకి రాసుకుని శవ పరీక్షకి వెళ్ళాలి. నువ్వు లోపలికి వెళ్ళి అగరు వత్తులు వెలిగించు. లోపల ఏడ్డుగారు ఉన్నారు.

గుర్నాధం: అగరువత్తులు ఎక్కడ వెలిగించాలండి. శవం దగ్గరా ఏడ్డుగారి దగ్గరా...

అప్పారావు: నా మొహం దగ్గర. ముందు లోపలికి వెళ్ళి చాపు. (గుర్నాధంని లోపలికి తోస్తాడు)

గుర్నాధం: అంత కోపం ఎందుకండి బాబు. ఏదో తెలీక అడిగాను. తెలుసుంటే అడుగుతానేటండి (లోపలికి పోతాడు)

అప్పారావు: చచ్చానా దేవుడా! ప్రొద్దుటే కామధేను లాడ్జిలో ఎవరో ఉరి పోసుకు చచ్చాడు అంటే ఇంక్వెస్ట్ రిపోర్టురాసి ఇబ్బంది గడువుకోవచ్చు. ఇంటికి వచ్చిన కూతురికి మనుగుడుపు అల్లుడికి దంత సిరి వుండనుకొంటే ఈ ఏడ్డు నన్ను స్టాక్ మీడియేటరు అంటాడేమిటి? ఆ...దాందేముంది...ఏదో చిన్న మస్కా కొట్టి, కాకాపట్టి శవ పంచాయతీలో కూర్చుంటే చాలు. శవ పంచాయతీకి వంద, నేర పరిశీలన రిపోర్టుకి వంద, ఎంత చచ్చు అయినా రెండొందలు రాల్తాయి. మరి ఇది స్టారు హోటలు, ప్రొప్రయిటర్‌కి శవాలంటే భయం. ఇంతకంటే గోల్డెన్ ఛాన్స్ ఏముంది? ముందెలాగో కాకాపట్టి డేవిడ్ రాజుని ఒప్పించానా? ఇక పులైపోతాను. ఏయ్ ఎక్కడ ప్రొప్రయిటర్. ఇంక్వెస్ట్ రిపోర్టుకి నేరస్థల పరిశీలన రిపోర్టుకి ఇచ్చుకో అయి దొందలు, కేసు బిగించి రాసేను అంటే జైలుకి పోరావ్, తేర్చి రాస్తానులే అని చిన్న దూబు చేస్తినా...ఓ వారం రోజులు ఇంట్లో గ్రాసం గడిచిపోద్ది. ముందు ఈ ఏడ్డుని బుట్టలో పడేసుకోవాలి. ఎలాగా...ఎలాగా...ఆ... శవం కాళ్ళు అస్తున్నయ్ (అప్పారావు తనలో తాను గొణుక్కుంటూ అటూ ఇటూ పచార్లు చేస్తుంటాడు)

(ఈలోగా PC420 ప్రవేశిస్తాడు)

PC420: (అప్పారావుతో) మా ఏడ్డుగారు ఏరండి?

అప్పారావు: (పచార్లు ఆపి) వచ్చావా...రా...రా... నీ మీద మీ ఏడ్డు ఫైర్ అయిపోతున్నాడు. ఏదో చిన్న కాగితం సర్కిలు ఆఫీసులో ఇవ్వమని పంపితే ఇంతసేపు చేస్తావా ఎనకటికి నీలాంటి వాడ్నే మందుకు పంపితే మాసికాసికొచ్చేడట...

PC420: ఏదో చిన్న కాగితమా...? చిన్న కాగితం అయితే అంత జాగ్రత్తగా సి.ఐ.గార్కి స్వయంగా ఇవ్వమని ఎందుకు పంపడం. సర్కిలు ఆఫీసులో సి.ఐ. గారు లేరు. రాత్రి బీట్ చెక్కింగ్‌కి టవున్ రౌండ్స్‌కి వెళ్ళారంట. ఇంకా ఆఫీసుకి రాలేదు. స్వయంగా అందచేయమని ఈ ఏడ్డుగారు చెప్పారు కదా అని సి.ఐ. గారి బంగ్లాకి వెళ్ళి, ఆయన్ని నిద్రలేపి మరీ ఇచ్చాను. ఇక చూస్కో ఆయనకి ఎక్కడలేని కోపం వచ్చింది. ఇది ఏమన్నా ఎక్స్‌ప్రెస్ ఎఫ్.ఐ.ఆరా ...అర్జంటుగా నిద్ర లేపి ఇవ్వడాన్కి... ఏం కొంప మునిగింది... ఆఫ్టరాల్ గెస్ట్ హవుస్ రిజర్వేషన్ కాగితమే కదా, ఆఫీసులో ఇచ్చి ఏడొచ్చుగా అని ఆయన తల వాచేటట్లు చివాట్లు పెట్టారు. ఇదంతా (నెమ్మదిగా) ఇదంతా నన్ను చివాట్లు తినిపించడాన్కి ఏడ్డుగారు ఏసిన ఎత్తు... ఎందుకంటావా (రూం నెం. 116 వైపు చూసి ఏడ్డు రావడం లేదని నిర్ధారణ చేసుకొని) మన ఎస్.ఐ.గారు నన్ను లైక్ చేసి వెంట తిప్పకుంటారని ఈ ఏడ్డుగార్కి కడుపు మంట. కాకపోతే ఏంటి వెధవ గెస్ట్ హవుస్ రిజర్వేషన్ కాగితం— ఏదో కొంప మునిగినట్టు— ఎక్స్‌ప్రెస్ ఎఫ్.ఐ.ఆర్.లో ఇంటికి వెళ్ళి సి.ఐ. గార్కి స్వయంగా ఇవ్వాలా? రాత్రి సి.ఐ. గారు టవున్‌లో రౌండ్స్ తిరిగారని ఆలస్యంగా ఆఫీసుకి వస్తారని అనవసరంగా నిద్రలేపితే చికాకు పడతారని ఈయనకి మాత్రం తెలీదా!

అప్పారావు: ఎక్స్‌ప్రెస్ ఎఫ్.ఐ.ఆర్. అంటే గ్యాపకం వచ్చింది (గదిలోకి చూపించి) లోపల శవం ఎక్స్‌ప్రెస్ ఎఫ్.ఐ.ఆర్. పంపించేటట్టు వుంది.

PC420: ఆ...నిజంగానా...? మర్డరా?

అప్పారావు: ష్...గోడకి చెవులుంటాయి...నా డౌట్లు నాకు వున్నయ్. ఉరి పోసుకున్న శవం కాళ్ళు లక్షణంగా మంచం మీద ఆన్చి వున్నాయి. నెమ్మది మీద అన్నీ తేల్తాయి కదా!

(లోపల నుండి గుర్నాధం, హెడ్ కానిస్టేబులు వస్తారు)

డే.రా: (PC420ని చూసి కోపంగా) ఇప్పుడా నువ్వు రావడం?

PC420: సారీ సార్...మీరు ఇమ్మన్న కాగితం సి.ఐ.గారి బంగ్లాకి వెళ్ళి ఇవ్వాల్సి వచ్చిందండి.

NARAYANNAGAR
RK
విజయవాడ-520 002
66976
MUKKAMALA



అప్పారావు: (తనలో) అమ్మో! పోలీస్ నేక్ అంటే ఇదే...ఇంతసేపు ఏడ్డు మీద అటాస్ పటాస్ అన్నాడు. ఇప్పడేమో సారు మీరు అంటున్నాడు. నిజంగా బ్రతకనేర్చినోడు!

డే.రా: (విసుగ్గా) సరి...సరి నువ్వు అర్జంటుగా వెళ్ళి ఫోటో గ్రాఫర్‌ని తీసు కురా. శవాన్ని యాంగిల్స్‌గా ఫోటోలు తీయించాలి.

PC420: అలాగేసార్ (తనలో) ముందే చెప్పొచ్చు కదా...అనవరంగా నన్ను వర్రీ చేయడానికి గాని (సెల్యూట్ చేసి వెళ్ళిపోతాడు)

అప్పారావు: (హెడ్‌తో) లోపల శవాన్ని దాని పొజీషన్ని చూసేవు కదా డేవిడ్ రాజు. మరణం గురించి నీ అభిప్రాయం ఏమిటి?

డే.రా: ఇంకా దర్యాప్తు మొదలు పెట్టందే ఏదో ఒక నిర్ణయానికి రావడం మంచి పద్ధతి కాదు. ఫోటో గ్రాఫర్ వచ్చి శవం ఫోటోలు తీసాక, అప్పడు శవాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, శవం మీద గాయాలు అవి పరీక్షించందే ఏ సంగతీ చెప్పడానికి వీల్లేదు. అది సరైన దరియాప్తు అనిపించుకోదు.

అప్పారావు: (సంశయంగా) అది సరే, శవం చూస్తే సీలింగ్ ఫాన్‌కి ఉరి వేసుకుంది. క్రింద కాళ్ళు నిక్షేపంలా మంచం మీద ఆని వున్నాయి. మరి ఉరి ఎలా కుదిరింది...

డే.రా: కుదరడానికి ఆస్కారం ఉందిలే. ఇటువంటి వాటిని పార్షియల్ హేంగింగ్ అంటారు. కాళ్ళు ఆనడమే కాదు, కూర్చొని, పడుకొని కూడా ఒక మనిషి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోడానికి అవకాశం వుంది. అన్ని రకాల చావుల్లోను ఉరి వల్లే ప్రాణం సులువుగా పోతుంది. కంఠం మీద తగు మాత్రం వత్తిడి రాగానే ఉరేసుకుంటున్న మనిషి కాన్షస్ తప్పతుంది. అప్పడు అతను ఉన్న పరిస్థితిని బట్టి కాళ్ళు నేలకు ఆనినా, మొత్తం శరీరం నేలకు ఆనినా ప్రయోజనం వుండదు. ఎందుకంటే అది ఊపిరికి ఉరిత్రాడుకి వున్న సమస్య. ఒకవేళ కాన్షస్ ఎక్కువగా వుండి, బ్రతుకు మీద తీపితో కంఠానికి వున్న ఉరిత్రాడుని తెంచుకోవాలని కొందరు ఆఖరి ఘడియల్లో ప్రయత్నిస్తారు. అప్పడు వాళ్ళ చేతులు ఉరిత్రాడుని తెంచుకొనే భంగిమలో వుంటాయి. నూటికో కోటికో ఒకరు చావు నుండి తమని తాము రక్షించుకుంటారు. మిగిలిన వాళ్ళు తాడుని తెంచుకొనే ప్రయత్నం లోనే చచ్చిపోతారు. సులువుగా, సుఖంగా చచ్చిపోతారు.

అప్పారావు: సులువుగా, సుఖంగానా...?

డే.రా: అవును.

గుర్నాధం: అదెలాగండి. బలవంతంగా ప్రాణాలు పోతుంటే గిజగిజలాడిపో వాండి?

డే.రా: (గుర్నాధంతో) చూడు గుర్నాధం! మీ లాడ్జిల్లో మాలిష్ చేసే వాడు మాలిష్ చేస్తూ చేస్తూ కంఠం చుట్టు చేతులు వేసి మన కంఠం మీద నెమ్మదిగా వత్తుతాడు చూడు. అప్పడు మనకి పరిసరాల్లో ఏం జరుగుతు న్నదో తెలీదు. గాల్లో తేలిపోతున్నట్టు వుంటుంది. ప్రాణానికి హాయిగా వుంటుంది. ఆ నొక్కడం కొంచెం కొంచెం ఎక్కువ చేస్తే మనం ఫినిష్... సులువుగా ప్రాణం పోతుంది.

గుర్నాధం: అయ్యబాబోయ్...అయితే మాలిష్ చేయించుకోగూడదండి

అప్పారావు: మరి సుఖంగా అన్నావ్ గురూ...

డే.రా: మరణశిక్ష విధించడానికి గవర్నమెంటు ఉరితీసే పద్ధతినే ఎందుకు ఎన్నుకున్నది అనుకున్నావ్. మిగిలిన పద్ధతులు అనాగరికం, బాధితుడికి నరకం. ఉరివల్ల మనిషి స్పృహ తప్పతాడు. చావు సులువుగా వస్తుంది. మరణానికి ముందు సెమన్ ఎజాక్యులేషన్ కూడా జరుగుతుంది.

అప్పారావు: అంటే...(సంశయంగా)... అంటే... మన...వీర్యం...!

డే.రా: ఆ...అదే...వీర్య స్ఖలనం జరుగుతుంది. దానివల్ల మరణంలో కూడా సుఖం కలుగుతుంది.

గుర్నాధం: ఈ చావు ఏదో గమ్మత్తుగా వుందండి...

అప్పారావు: మరి గురూ డేవిడ్ రాజు, లాస్ట్ మంత్ మన త్రీటవున్‌లో ఓ ముద్దాయి లాకప్‌లో ఉరేసుకున్నాడు కదా. ప్రజలు, పేపరోళ్ళు తెగ గొడవ చేసారు–ముద్దాయిని పోలీసులే చంపి ఆత్మహత్యగా చిత్రించారని...

డే.రా: ముద్దాయిని చంపాల్సిన అవసరం పోలీసులకి ఎందుకుంది. మాకే మన్నా పగా? కోపమా? ప్రజల కోసం ప్రజల ఆస్తుల కోసం, దొంగల్ని, దోపిడీదారులని తీసికొచ్చి ఇంటరాగేషన్ చేస్తాం... ఆ ఇంటరాగేషన్‌లో ప్రాణం విసిగినవాడు కొన్ని సందర్భాల్లో ఆత్మహత్య చేసుకుంటాడు. దాన్ని లాకప్ డెత్...పోలీసులు చేసిన హత్య అంటారు.

గుర్నాధం: (తనలో) అమ్మో! ఈ ఏడ్డుగారు కొంచెం నరుకున్న వాడే. ఈ అప్పారావులా డబ్బుకోసం మనుషుల్ని అదరగొట్టే రకం కాదు.

మంచి చేసుకొంటే కొంచెం గుండెదడన్నా తగ్గుతుది (ఏదో రాసుకొంటున్న హెడ్‌తో) అయ్యా హెడ్డుగారు తమకి ఏమన్నా కాఫీగాని... టీగాని...

అప్పారావు: (విసుగ్గా) కాఫీగాని టీగాని అంటావేంటి. రెండూ తెస్తే నీకొంప ఏం మునిగిపోద్ది. ఎవరికిష్టమైంది వాళ్ళు తాగుతారు. అలాగే సిగరెట్లు కూడా తే... పోలీసుతో వ్యవహారం అంటే తమాషాగా వుందా?

గుర్నాధం: (కోపంగా) ఎందుకండి అంత కోపం... ఏమేమి కావాలో చెప్పండి. అన్నీ తెస్తాను.


అప్పారావు: అంత కోపం నీకెందుకయ్యా! నీ తాతగారి ముల్లేమయినా ఖర్చు పెడతావా? అంతా ఆ ప్రొప్రయిటరుదేగా... వెళ్ళు వెళ్ళి ... కాఫీ... టీ... బిస్కెట్లు... సిగరెట్లు తీసుకురా (గుర్నాధం వెళ్ళబోతాడు) ఇదిగో గుర్నాథం అలాగే నాలుగు దస్తాలు తెల్లకాగితాలు, కోర్టు బ్రాండ్ కార్బన్ పేపరు, డజను ... (గుర్నాధం వెళ్ళతాడు)

డే.రా: అవెందుకయ్యా! మన దగ్గర వున్నాయి కదా!

అప్పారావు: తేనియ్యి గురూ! వాడినన్ని వాడదాం మిగిలినవి ఇంటికి పట్టుకె ళితే పిల్లలకి నోటు బుక్కుల కింద పనికొస్తాయి.

డే.రా.: ఛ... ఛ...

అప్పా: అదేంటి గురూ ఛ... ఛ... అంటావ్. తప్పేంటి. మిగిలినవే కదా పట్టికెళ్ళేది. అయినా ఇవాళ మాత్రమే మనం అడిగినవి సప్లయ్ అవుతాయి. రేపు మనం అడుగుతామా?... అడిగితే వాళ్ళు ఇస్తారా?... అందిన కాడికి ఇప్పడే లాగెయ్యాలి. రేపు టీ నీళ్ళు కూడా మొహాన్న కొట్టరు. ఇది స్టార్ హోటల్ అని మర్చిపోకు. ఫోటోగ్రాఫర్ వచ్చిన వెంటనే



## రచయితే దర్శకుడైతే...?

రచయితే దర్శకులైన కొన్ని చిత్రాలు – వాటి రిజల్ట్సు:

* 1960వ సంవత్సరంలో శ్రీ పినిశెట్టి డైరెక్టు చేసిన 'నిత్య కల్యాణం – పచ్చతోరణం' ఆనాడు కొన్ని సెంట్రల్లో పత్తా లేకుండా పోయింది.

* 1961లో శ్రీ ముక్కామల దర్శకత్వంలో విడుదలైన 'ఋష్యశృంగ' వెరైటీ చిత్రం పరాజయం పొందింది.

* అదే సంవత్సరంలో విడుదలైన సాహిత్య అకాడమీ గ్రహీత శ్రీ పాలగుమ్మి పద్మరాజు కలం నుండి వెలువడి, దర్శకత్వంలో తెరకెక్కిన 'బికారి రాముడు' నిర్మాతను బికారి చేసింది.

* డైలాగులలో నూతన ప్రక్రియ పెట్టే శ్రీ ఆత్రేయ 'వాగ్దానం' ప్రేక్షకులభిమానం దోచుకోలేకపోయింది.

* శ్రీ సముద్రాల దర్శకత్వంలో వచ్చిన 'బభ్రువాహన' బబ్బుంది.

* రచయిత శ్రీ రాజశ్రీ దర్శకత్వంలో వచ్చిన 'చదువు – సంస్కారం' ఏమైంది? ఇంతే సంగతులు.

* 1975లో శ్రీ వేటూరి దర్శకత్వంలో విడుదలైన 'భారతి'కి అంతేగతి.

* శ్రీ దాసరి నారాయణరావు మబ్బులో తేలివచ్చి 'ముద్దబంతిపూవు'లో అందరి అంచనాలను తారుమారు చేశాడు.

– పి.ఆర్. బద్దిగం

ఇంక్వెస్ట్ మొదలు పెట్టేద్దాం. మొత్తం ముగ్గురు పంచాయతీదార్లు చాలు... అయిదుగురు ఎందుకు చాదస్తం గాని... మిగతా ఇద్దర్నీ ఇక్కడ సెట్ చేద్దామా... మా వాళ్ళకి కబురెట్టే మంటావా?

డే.రా.: మొదటిదానికి మొగుడు లేటంటే, కడదానికి కళ్యాణం అన్నాడట వెనకటికి ఎవడో. అసలు నువ్వే పంచాయతీ దారుడుగా వద్దంటే, మళ్ళీ మీ వాళ్ళు అంటావేమిటి?

అప్పారావు: నేను ఎందుకు పనికిరాను గురూ! ఎప్పుడయినా శవపంచాయతీ రిపోర్టులో అక్షరం ముక్క తప్పు రాసేనా? మొత్తం ఇరవై ఆరు కాలాలు తడుంకోకుండా అప్పచెప్పేయమంటావా ( ఎలిమెంటరీ స్కూలు విద్యార్థిలా చేతులు కట్టుకుంటాడు)

డే.రా.: ఆ... (విసుగ్గా) తప్పులు రాస్తావని కాదయ్య మొగుడా! స్టాకు మీడియేటర్లు చేత రిపోర్టులు రాయించవద్దు. కేసులన్నీ ఆ కారణం చేతనే కొట్టేస్తున్నారు అని APPగారు రిపోర్టు పెడితే ఇకనుంచి ఆ ప్రాక్టీసు మానకపోతే రెండేసి ఇంక్రిమెంట్లు తెగ్గోస్తానని DSP దొరగారి వార్నింగ్ మెమో వచ్చింది.

అప్పారావు: (యథాలాపంగా) ఆ ... ఆ మెమోలు మామూలే గురూ! అవి ఫైలు చేసి మన పనులు మనం చేసుకుపోవడమే. అయినా బంగ్లాలో వుండి, జీపులో తిరిగే DSPగార్కి ఇక్కడ ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఏం తెలుసు... ఇదేమన్నా ఇంగ్లాండా... ప్రజలు పోలీసోడికి అడిగిన వెంటనే సహాయం చెయ్యడానికి... ఇండియా ... అన్నట్టు DSP అంటే గుర్తుకు వచ్చింది. వచ్చేనెల మీ స్టేషన్‌కి DSP ఇన్‌స్పెక్షన్ వుంది కదా... స్టేషన్ డెకరేషన్‌కి ఇవి వుంచు ( అప్పారావు గుర్నాథం దగ్గర్నుంచి తీసికొన్న wall spray, సెంటు సీసాలు డేవిడ్ రాజుకి ఇస్తాడు)

డే.రా.: (వద్దని బలవంతం మీద తీసుకొంటు) మా DSPగారు ఇటువంటి ఆడంబరాలకు మురిసిపోడు. డ్యూటీ మైండెడ్. రికార్డు అంతా పరఫెక్ట్‌గాను అప్-టు-డేట్‌గాను వుండాలి.

అప్పారావు: (కాకాగా) ఆ ... నువ్వు మాత్రం డ్యూటీ మైండెడ్ కాదేటి ... నువ్వు అందరి ఏడ్డుల్లాగానా! ఆ వన్ టవున్ ఏడ్డు ఏడు కొండలు, త్రీ టవున్ ఏడ్డు సింహాచలం... అళ్ళని చూసేవా ...? శవాలంటే ఆమడదూరం పారిపోతారు... శవపంచాయతీ అదీ నేనే చేసి 17వ కాలం మాత్రం అళ్ళ సంతకాలకి ఒదిలి పెడతా...

డే.రా.: ఎవరి సంగతో నాకు ఎందుకు. నా పద్ధతి నాది. వాళ్ళ పద్ధతి వాళ్ళది. నేను మాత్రం ఏ శవాన్ని అయినా క్షుణ్ణంగా పరిశీలించిగాని శవ పరీక్ష మొదలుపెట్టను. అదయినా DSPగారి మెమో అందుకున్నాక ఫ్రెష్ మీడియేటర్లతోనే ... చట్టం కూడా ఈ శవ పంచాయతీలు, సేజర్లు, సెర్చ్‌లు చెయ్యడానికి రెస్పెక్టబుల్ ఇన్‌హాబిటెంట్స్ ఆఫ్ దట్ లొకాలిటీ అంది...

అప్పారావు: చిత్రంగాని గురూ! ప్రతిచోట ఫ్రెష్ మీడియేటర్లు! రెస్పెక్టబుల్ ఇన్ హాబిటెంట్స్ ఎక్కడ దొరుకుతారు? పోయిన నెల ఓ మర్డర్ కేసులో నేను కాకినాడనుండి కానివాడ వెళ్ళి అక్కడ శవపంచాయతీ రాయలేదా...? ఎక్కడ కాకినాడ...? ఎక్కడ కానివాడ...? దగ్గర దగ్గర రెండువందల కిలోమీటర్లు పై చిలుకు దూరం మరి అప్పుడో... ఇప్పుడు మెమో ఇచ్చిన DSPగారే అప్పుడు నా ఇంటికి జీపు పంపేరు. అంతెందుకు నిన్నంటే నిన్న... మీ DSPగారి ఇంటిముందు ఓ బిచ్చగత్తె చచ్చిపోతే వన్‌టవున్ వాళ్ళు నా చేతనే కదా శవపంచాయతీ జరిపించింది. నేనొక్కడినేనా మరి ఇద్దరు కూడా మా వాళ్ళే. నేనే ఎరేంజ్ చేశాను. ఏం గిట్టిందని... శవపంచాయతీ జరుగుతున్నంతసేపు కాఫీలు... సిగరెట్లు అంతేకదా...? అయినా ఏం కిట్టదని మేం రావన్నామా? పోలీసులు, పంచాయతీదార్లు... భాయి... భాయి... ఏదో ఇలా స్టారు హోటలు బేరాలు తగిల్తే మీరు ఇప్పించక మానరు... దిక్కూ మొక్కూ లేని శవాలు వస్తే మేం ఫ్రీగా రాకమానము... అంతేగదా...

డే.రా.: డియస్పీగారు అయితే బాధలేదు. మా వాడే కనుక ఎలాగో నచ్చచెప్తకుంటాం. మాజిస్ట్రేటులు వూరుకోవడంలేదు కదా? ప్రతి కేసు ఎక్విటల్ ఇచ్చేస్తున్నారు. మా IInd A.J.F.C.M.లో కోర్టు మాజిస్ట్రేటు అయితే మరీను... D.O. లెటర్లే రాస్తున్నాడు డైరెక్ట్‌గా S.P.గారికి... స్టాకు మీడియేటర్ల గురించి...

అప్పారావు: (టపీమని) అది... మరి కడుపునొప్పితో ఆయనగారి మరదలు ఉరేసుకొని చచ్చిపోయినప్పుడు....? శవపంచాయతీ ఎవరు చేశారో తెల్సా... నేను.. ఈ స్టాకు మీడియేటరే... మరి అప్పుడేవయ్యారు ఫ్రెష్ మీడియేటర్లు, రెస్పెక్టబుల్ ఇన్‌హాబిటెంట్ ఆఫ్ దట్ లొకాలిటీ. ఒక్కడు... ఒక్కడంటే ఒక్కడు వచ్చేడా... అహా... ఆఖరికి ఈ అప్పారావే దిక్కయ్యాడు. ఎప్పుడు కోర్టులో కొరకొర చూసే ఆ మాజిస్ట్రేటు బాబు అప్పుడు నా వంక ఎలా చూసేడో తెల్సా...?

డే.రా.: ఎలా చూసేడు...?

అప్పారావు: ఎలాగా... ఇప్పుడు నువ్వు సడన్‌గా హోం మినిస్టరువైపోతే మీ ఎస్.పి.గారు నిన్నెలా చూస్తారో అలాగా... అలాగే చూశాడు.

(గుర్నాథం కాఫీ... టీ... బిస్కెట్లు, తెల్ల కాగితాలు మొదలగు సరంజామాతో వస్తాడు) గుర్నాథం వాళ్ళకి బిస్కెట్లు అవి సర్వ్ చేస్తుంటాడు)

అప్పారావు: ఇదిగో గుర్నాథం! నువ్వు కాసేపు అలా బైటకు వెళ్ళు మేం ఇద్దరం ఇన్‌వెస్టిగేషన్ గురించి కొంచెం సీరియస్‌గా మాట్లాడుకోవాలి.

(అప్పారావు, డేవిడ్‌రాజు కాఫీలు త్రాగుతుంటారు)

అప్పారావు: చూడు, డేవిడ్‌రాజు, ఇన్నాళ్ళనుండి డిపార్ట్‌మెంటులో సర్వీస్ చేస్తున్నావ్! ఏటి సంపాదించావ్, నీతో ఎన్‌లిస్టు అయినోళ్ళు తలో ఇల్లు కట్టుకున్నారు. గట్టిగా మాట్లాడితే డాబా ఇళ్ళు కట్టుకున్నారు. మరి నువ్వు (వ్యంగ్యంగా) వట్టి ఇంటివాడివి మాత్రం అయ్యావ్. అందుకని నేను సెప్పేదేటంటే అందిన కాడికి ఒడిసేయాలి అవకాశం అస్తమాను రాదు. ఇలా జన్మకో శివరాత్రి. మరి మీ ఎస్.ఐ.గారు ఇంటిలిజెన్స్ ట్రయినింగ్ వెళ్ళాడు గాని వుంటేనా ఎంత అడావిడి చేసేవోడు. అటూ ఇటూ చూసి నాలుగు రంకెలేసి... హోటలు ప్రొప్రయిటర్ని రప్పించి... అసలిది మర్డర్ నువ్వే చేసేవని అందాక స్టేషన్‌లో కూకో అనేటోడు. అనక బేరం కుదిరాక ఇది ఆత్మహత్యే అని తేల్చేసేవోడు...

డే.రా.: ఛీ... ఛీ... అలా చెయ్యడం పాపం కాదా... రేపు ప్రభువుకి ఏం సమాధానం చెప్తాం...

అప్పారావు: రేపు ప్రభువుకి ఏం సమాధానం చెపుతాం అన్నది కాదు ప్రశ్న... ఇవాళ మన ఆఫీసర్‌కి ఏం చెబుతాం అన్నది జవాబు. ఈ కరువు రోజుల్లో పెళ్ళాం పిల్లల్ని ఎలా పెంచుతాం అన్నది ప్రస్తుతం మన ముందున్న పెద్ద కొచ్చిన్. (రహస్యంగా) మొన్న నిన్న కాక మొన్న... ఇంకా రెండు మూడు రోజుల్లో మీ ఎస్.ఐ.గారు ఇంటిలిజెన్స్ ట్రయినింగ్ హైద్రాబాద్ వెళతాడు అనగా జరిగిన కేసు... ఏది

ఆ తిమ్మాపురం మాజీ కరణంగారి కోడలి చావు కేసు... ఎలా చచ్చింది ఆ కరణం కోడలు?...

డే.రా.: నూతిలో పడి...

అప్పారావు: అదే నూతిలో ఎందుకు పడింది?

తెల్లవారుజామున నీళ్ళు తోడ్డానికని వెళ్ళి...


అప్పారావు: (నాటకీయంగా) అలవాటు ప్రకారం తెల్లవారుజాము నీళ్ళు తోడ్డానికని ఎల్లి, సీకట్లో కాలుజారి ప్రమాదవశాత్తు నూతిలో పడి, సమయానికి తగిన సాయం అందక, నీటిలో మునిగి, వూపిరిఆడక, మరణం సంభవించినది...

డే.రా.: జెనవున్... అంతే...

అప్పారావు: (వ్యంగ్యంగా) అంతే... అదేగా శవపంచాయతీ 15వ కాలంలో రాసింది... రాసింది నేనే కదా... ఈ స్టాకు మీడియేటరే రాసింది... కాని నూతి చప్టామీద అక్కడక్కడ పోళ్ళు ఎందుకొచ్చాయి... అహ... ఎందుకొచ్చాయి..?

డే.రా.: (ఆశ్చర్యంగా) ఏంటీ... నూతి చప్టామీద చోళ్ళు వున్నాయా... నాకు తెలియదే...?

అప్పారావు: నీకే కాదు ఐ.ఓ.... మీ ఎస్.ఐ. గార్కి తెలియలేదు. కాని ఈ అప్పారావే పట్టేశాడు.. ఇదేమిటి కరణం అంటే... అంతే... కరణం షాక్‌కొట్టిన శవంలా అయిపోయాడు. కట్నం సరిపోలేదని, నూతి చప్టామీద ప్రీ ప్లానుడుగా చోళ్ళు జల్లి, కోడల్ని నూతిలో జారిపడేలా, అత్త మామ, ఆడపడుచు, భర్త, మరిది కలిసి కుట్రపన్ని చేసిన హత్య, వరకట్నం సావు



## లేకపోవటం

సాయంత్రం రాత్రిలో కరిగిపోయింది
సన్న సన్నగా చీకటిముల్లు గుచ్చుకుంటోంది
ఎవ్వరూ లేని ఇంట్లో
నిశ్శబ్దం గది గదీ తిరుగుతోంది
క్షణాల మధ్య బందీనై నేను-
అగరు పొగలా చేజిక్కని ఆలోచనలూ
అలలు ఆగిన లోపల కదలీ
గడి పడిన గొంతుకా
వెరసి నేను
అడుగుల చప్పుళ్ళు లేవు నవ్వుల వాసనల్లేవు
చుట్టూతా దగ్గర దూరాలుగా స్థాయీభేదాల్లో
నీళ్లలో చేపల్లా ముట్టుకునే శబ్దాల్లేవు
మాట్లాడితే-కుర్చీతోనో టేబుల్‌తోనో ఫ్యాన్‌తోనో
తాకితే-తలుపుల్నో గోడల్నో
ఏదీ అంతరంగాన్ని తాకేది కాదు
సంబంధంలో అసంబంధం ఇది
ఏమీ కాకపోవటం అంటే ఇదే
కల్పన కదలిక లేనివేళ
జీవాణువులు విసురించే సజీవ ప్రక్రియ లేని వేళ
ఇవాళ-
బహుశా నేనూ లేను

— పాపినేని శివశంకర్

అని పంచాయతీ కాలం 15లో రాస్తానని కరణాన్ని పక్క గదిలోకి తీసుకెళ్ళి బెదిరించేసరికి, తాసిల్దారుకి టీ నీళ్ళు పోయని కరణం పంచాయతీ దార్లలో మొదటివాడిని అయిన నాకు ఎంతిచ్చాడో తెల్సా...?

డే.రా.: ఎంత...?

అప్పారావు: శవ పంచాయతీ రిపోర్టుకి అయిదొందలు, నేరస్థుల పరిశీలన రిపోర్టుకి అయిదొందలు, వెరశి వెయ్యి. పాముల్లు కిట్టని కేసయితే నేరస్తుల పరిశీలన అంతా శవ పంచాయతీ 8వ కాలంలోనే రాసేసేవోణ్ణి.... కాని మరి కేసు మంచిది కదా... అందుకని రెండూ సెపరేటు, సెపరేటు రాసేను.

డే.రా.: నేరస్థుల పరిశీలన రిపోర్టు నూతి చప్టామీద చోళ్ళు వున్నాయ్ అని రాసేవా...?

అప్పారావు: (వ్యంగ్యంగా) అలా రాస్తే కరణం డబ్బులు ఇస్తాడా? మీ ఎస్.ఐ. వూరుకుంటాడా... ? ఆ కేసులో మీ ఎస్.ఐ.కి నా లెక్క ప్రకారం... (ఆలోచిస్తుంటాడు)


డే.రా.: ష్... ఆగు... పి.సి. 420 గాడు వస్తున్నాడు. వీడికి చెవి కొరుకుడు రోగం వుంది. విన్నాడంటే వూసగుచ్చినట్టు ఎస్.ఐ. వచ్చేక చెవిలో వూదేస్తాడు. వీడు డిపార్ట్‌మెంట్‌లో గొప్పగా షయిన్ అయిపోతాడు. (ఎల్.పి.సి. 420, ఫోటోగ్రాఫర్‌తో వస్తాడు)

డే.రా.: (ఫోటోగ్రాఫర్‌తో) ఏయ్... ఇదిగో శవం ఎలాగున్నది అలాగే ఓ క్లోజప్పు.. ఓ లాంగ్ షాట్... ఏయ్.. గుర్నాధం... గుర్నాధం.. ఇలారా... ఇలారా.. (గుర్నాధం వస్తాడు)

డే.రా.: ఇదిగో గుర్నాధం. నువ్వు మా కానిస్టేబుల్‌కి కొంచెం సాయం చెయ్యి. శవాన్ని అటూ ఇటూ తిరగెయ్యండి. ఫోటోలు తియ్యాలి. (ఫోటోగ్రాఫర్‌ని ఉద్దేశించి) ఇదిగో యాజిటీస్‌గా ఓ లాంగ్ షాట్.. ఓ క్లోజప్పు, శవం మీద ఏవన్నా గాయాలు వుంటే ఆటిని కరెక్ట్‌గా ... మెడమీద లిగేచర్ మార్కు, క్లియర్‌గా తియ్యాలి. మిగిలినవి ఎలా బావుంటే అలా తియ్యి. (పి.సి. 420, ఫోటోగ్రాఫర్ గదిలోకి వెళ్తుంటారు. గుర్నాధం మాత్రం వెనక్కు ఆగి)

గుర్నాధం: (డేవిడ్ రాజుతో) సార్,...లాంగ్ షాటు క్లోజప్పు అంటున్నారు. ఏదైనా పిక్చర్‌కి పనిచేసారా...? (సమాధానం కోసం ఆగకుండా గదిలోకి వెళ్తాడు. డేవిడ్ రాజు సమాధానం ఇవ్వబోతుండగా ఫోన్ మ్రోగుతుంది. డేవిడ్ రాజు ఫోన్ ఎత్తడానికి వెళ్తుంటాడు)

అప్పారావు: వాడు కాదు డిపార్ట్‌మెంటులో (గుర్నాధంని చూపిస్తూ) వీడుంటే ఎస్సైనయిపోనూ!




డే.రా: (ఫోనులో) హల్లో...హల్లో...ఆ నేనే డేవిడ్ రాజుని. హెడ్డుగార్ని మాట్లాడుతున్నాను. ఏమిటి రేపు గౌతమికి నాలుగు ఎ.సి. సెకెండ్ క్లాసు టిక్కెట్లా...? ఎవరికి...ఆ...హోం గార్డ్సు డి.ఐ. జి. గారికి...డబ్బులు పంపేరా... ముందు రిజర్వు చెయ్యమన్నారా...తర్వాత పంపుతారటా...? సరి... సరి గవర్నమెంటు కాష్ ఉంటే తియ్యి... తర్వాత ఎడ్జస్ట్ చేద్దాం. ఏంటి ఉన్న కేష్ సరిపోదా... ఇద్దరు ముగ్గురు పి.సి.లకి జీతాలు డిస్‌బర్స్ చేయలేదుకదా, అందులోంచి... ఆ వాళ్ళు ఇప్పడే తీసికొన్నారా...అయితే ప్రక్క గణపతి కాఫీ హోటల్లో తీసికొని ఎడ్జస్ట్ చెయ్యి... నేనొచ్చి సరిచేస్తా (ఫోన్ పెట్టేస్తాడు)

అప్పారావు: ఏటి నువ్వు సరి చెయ్యడం...ఈలాగా సి.ఐ.గాని డి.ఎస్.పి.గాని స్టేషన్ విజిట్‌కి వచ్చి గవర్నమెంటు కేష్ షార్టేజి అని రాస్తే...సెక్షన్ ఏటో తెల్సా...409. మిస్ అప్రోప్రియేషన్ కేసు కట్టేస్తారు. నీమీద నీ డబ్బా రైటరు మీద...అప్పడు గాని ఆడుకుంటారేటి ఈ రిజర్వేషన్ సెయ్యమన్న ఓల్లు, సేయించుకున్న ఓల్లు. అసలా తర్వాత అన్ని డబ్బులొస్తాయి అన్న గేరంటి ఏటి...? ఇది వరకు ఎన్ని అవ్వలేదు...

డే.రా: అదికాదు...

అప్పారావు: అది కాదనే నేను సెప్పేది. పోలీసోడు అన్నాక రెండు మూడు ఏలు దగ్గిరెట్టుకోవాలి, సిల్లర కర్చులకని. అయి అయిపోతుంటే తిరిగి బర్తీ సేయాల. అంతేగాని గవర్నమెంటు కేస్సు వాడేసుకొని పీకలమీదకి, అప్పలు సేసి నెత్తిమీదకి తెచ్చుకోకూడదు.

డే.రా: ఇప్పడు ఇంతకీ...

అప్పారావు: ఏం లేదు, ఈ హోటలు ప్రొప్రయిటర్కి కబురెట్టు.

డే.రా: ఆయనకి శవాలంటే భయం అట...

అప్పారావు: మరి మనకి సరదా ఏటి? ముందు కబురెట్టు...కేసు కొంచెం డవుటు గుందను...

డే.రా: ముందు నన్ను శవాన్ని సరిగ్గా చూడనీ...శవం మీద గాయాలు అవి నోట్ చెయ్యని (డేవిడ్ రాజు గదిలోకి వెళ్తాడు)

అప్పారావు: నువ్వు పోలీసు వేంటయ్యా బాబు...నిన్ను అని ఏం లాభం? నిన్ను ఎన్‌లిస్ట్ చేసినోళ్ళని అనాల.

(ఇంతలో ఫోన్ మ్రోగుతుంది. అప్పారావు ఫోన్ ఎత్తుతాడు)

అప్పారావు: ఫల్లో... ఆ...నేను... మీడియేటరు అప్పారావుని. ఇంకా ఇంక్వెస్ట్ అవలేదు. అసలు మొదలుపెట్టలేదు. ఏడ్డుగారితో ఏం చెప్పాలి... మాజిస్ట్రేటు గార్కి గేస్ సిలిండరు అయిపోయిందా.. అర్జంటుగా పంపాలా... ఇంకేమిటి... గవర్నమెంటు డాక్టరుగార్కి కొత్త పిక్చరుకి మొదటి ఆటకి ఆరు టిక్కెట్లు కావాలి, డబ్బులు పంపేరా... లేదా... తర్వాత పంపుతారా... నీ దగ్గర కేస్సుతో నువ్వు ఎడ్జస్ట్ చేస్తావా... చెయ్యి... ఏడ్డు ఏటంటాడంటావా... ముందు సేసేయ్. కోడలు కొడుకును కంటానంటే వద్దనే అత్త ఉంటాదా... ముందు అటెండ్ అవ్వు. టిక్కెట్లు వాళ్ళకి ఇక్కట్లు పోలీసుకి...చెయ్యి... (ఫోన్ పెట్టేస్తాడు) (PC420 గదిలోంచి వస్తాడు)

PC420: చూడు అప్పారావు. ఈ ఏడ్డు నన్ను ఇబ్బంది పెట్టడానికి హరాస్ చెయ్యడానికి కాకపోతే ఏంటి. శవాన్ని గుర్నాధంగాడు ముట్టుకోగూడదా...నేనే ముట్టుకోవాలా...? శవం కొలతలు, గాయాలు, పుట్టుమచ్చలు అన్ని నా చేతనే చేయించాడు. గుర్నాధం పనికి రాడట. ఇప్పడు శవం గవర్నమెంటు ప్రోపర్టీ అట. దాన్ని గవర్నమెంటు పీపులు తప్పించి ఇంకెవ్వరూ ముట్టుకోకూడదట. కావాలని నన్ను హరాస్ చెయ్యడం తప్పించి ఏంటిది. ఇప్పడు ఈ చుట్టు ప్రక్కల గదుల్లోంచి, సాక్షుల్ని, ఇదిగో (తన చేతిలో సమన్ల పుస్తకం చూపించి) ఈ సమన్సు టు ది పంచాయతీ దార్స్ వుస్త

కంలో సంతకాలు తీసికొని, సరికొత్త పంచాయతీదార్లని అంటె రెస్పెక్టబుల్ ఇన్‌హాబిటెంట్స్ ఆఫ్ దిస్ లొకాలిటీ అట. వీళ్ళందరిని క్షణాల మీద తీసికొని రావాలట. అప్పుడుగాని ఈయన గారు శవ పంచాయతీ మొదలుపెట్టరట. మనలో మనమాటగాని అప్పారావు, ఈ దేశంలో అలా వాలంటీర్‌గా వచ్చే సాక్షుల పంచాయతీదార్లు ఎవరుంటారు?

అప్పారావు: కరెక్ట్...కరెక్ట్‌గా చెప్పావు. అసలు ఈ నల్ల దొరలకి చట్టం రాసింది ఓ తెల్లదొర. ఆవుకి ఎండ గేదెకి నీడ కావాలి. ఇదీ అంతే. కాకపోతే ఏంటి, బ్రిటిష్ పోలీసోడి దగ్గర ముద్దాయి నేరం ఒప్పుకుంటే అక్కడ కోర్టులో చెల్లుద్దట! మరి మన నల్లదొరల దగ్గర ముద్దాయి ఒప్పకోలు...ఇక్కడ కోర్టుల్లో చెల్లదట. మరి ఈ రెండు చట్టాలు రాసింది తెల్లదొరే.

**PC420:** అయినా నా ప్రయత్నం నేను చెయ్యాలి కదా? చూద్దాం. ఈ చుట్టుపక్కల గదుల్లో వున్న వాళ్ళు ఏపాటి సాక్ష్యం చెపుతారో...సరికొత్త పంచాయతీదార్లు కూడా కావాలట (PC420 సాక్షుల కోసం వెళతాడు)

అప్పారావు: (వెళుతున్న PC420తో) ఇదిగో 420 గారు ముందు సాక్షుల్ని సేకరించు. పంచాయతీదార్ల సంగతి తర్వాత చూద్దాం.

(డే.రాజు, గుర్నాథం, ఫోటోగ్రాఫర్ రూం. నెం. 116 నుండి వస్తారు)

అప్పారావు: (డేవిడ్ రాజుతో) ఇదిగో రాజు మీ PC420 సాక్షుల కోసం ఎల్లాడు. స్టేషన్ నుండి ఫోన్ వచ్చింది. మాజిస్ట్రేటు గార్కి గేస్ సిలిండరు. గవర్నమెంటు డాక్టరుగార్కి సినిమా టిక్కెట్లు కావాలట. అయిందెలాగు అయింది. ఈటిని గూడా గవర్నమెంటు కేస్స్... తన దగ్గర డబ్బులు సరిపెడతాను అన్నాడు డబ్బా రైటరు. నిన్ను డిస్టర్బ్ చెయ్యడం ఎందుకని సరే అన్నాను. అయినా డేవిడ్ రాజు, గవర్నమెంటు కేస్స్ తాసుపాము లాంటిది...కబురెట్టు.

డే.రా: ఇది క్లియర్ కేస్ ఆఫ్...

అప్పారావు: మర్డర్...మర్డర్...ఈ గుర్నాథం గాడిని ఆ ప్రొప్రయిటర్ గాడ్ని బొక్కలోకి తోసి నాలుగు ఉతికితే నిజం బయట పడద్ది.

గుర్నాథం: అయ్యబాబోయ్ నాకేం తెలీదండి (ఏడుపు మొదలెడతాడు)

డే.రా: ఊర్కోవోయ్. ఆడపిల్లలా ఏడుస్తావేంది.

అప్పారావు: అమ్మో!... ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ సచ్చిపోతాడా ఎవరన్నా...? అయినా ఫైవ్ స్టారు హోటలులో దిగినోడు, ఏ ఫారిన్ బ్రాందీయో తెచ్చుకొని అందులో ఖరీదయిన విషం ఏదో కలుపుకొని చస్తాడు కాని ఇలా గొడ్ల చావిడిలో ఉరేసుకున్నట్టు...

డే.రా: దాందేముంది గాని. ఇది క్లియర్ కేస్ ఆఫ్...

అప్పారావు: మర్డర్ డేవిడ్ రాజు మర్డర్! (గుర్నాథంతో) ఒరేయ్ గుర్నాథం మీ ప్రొప్రయిటరు, ఈ గదిలో శవం అయిన కేశవం నిన్న ఎందుకో కేకలు వేసుకున్నారట కదరా...!

గుర్నాథం: అయ్యబాబోయ్. నాకేం తెలీదండి. అయినా మా ప్రొప్రయిటర్ గారు ఎప్పుడో గాని ఇక్కడికి రారండి. సుమారు రెండు నెల్ల క్రితం హోటలు వార్షికోత్సవానికి వచ్చారండి. మళ్ళీ రాలేదు. అంతా మా మానేజరు గారే చూసుకొంటారు.

అప్పారావు: అయితే మానేజరు, కేశవం కేకలు ఏసుకున్నారా...?

గుర్నాథం: అదేం లేదండి. అయినా మానేజర్లు ఎవరైనా కష్టమర్లతో గొడవ పడతారండి. బిజినెస్‌కి ఎంత దెబ్బండి...

అప్పారావు: (అసహనంగా) మరి కేకలు వేసుకోకుండా, గొడవ పడకుండానే కేశవం మెడకి తాడేసి చంపేశారా...?

డే.రా: (కాస్త కోపంగా) చంపడం అంటావేమిటయ్యా. ఇది క్లియర్ సూసైడ్ ఆత్మహత్య ( అప్పారావు నెత్తి పట్టుకొంటాడు) సూసైడ్ చిట్ కూడా ఉంది కదా! ఎఫ్.ఐ.ఆర్.తోపాటు గుర్నాథం అది కూడా ఇచ్చాడు. రెంటిని కోర్టుకి పంపేసాను.

గుర్నాథం:– అవునండి, నా రిపోర్టుతోపాటు ఈ శవం కేశవం రాసిన రెండు ఉత్తరాలు పొద్దుట మీకే స్వయంగా ఇచ్చాను.

అప్పారావు:– రెండుత్తరాలా...

డే. రా.:– ఔను. ఒకటి కేశవం పోలీసులకి రాసింది, తన ఆత్మహత్యకి ఎవరూ బాధ్యులు కారని, రెండోది హోటలు యాజమాన్యానికి హోటలుకి చెడ్డ పేరు తెస్తున్నందుకు క్షమించమని...

గుర్నాథం:– (అప్పారావుని చూపిస్తూ) కాని ఈయనేటండి, ఏదో మధ్యవర్తి అటండి. పోలీసు డిపార్ట్‌మెంటుకి వెన్నుముక లాంటోడట వచ్చిన కాడ్నుంచి మర్డర్...మర్డర్... ఒకటే మోత.

అప్పారావు:– (విసుగ్గా గుర్నాథంతో) నువ్వు కాసేపు నోరు మూసుకో! ఇదిగో డేవిడ్ రాజు ఇది ఖచ్చితంగా మర్డర్. ఎవరో ఒకరు చంపకపోతే కనీసం ఈ గుర్నాథంగాడైనా డబ్బు కోసం కేశవాన్ని చంపేసుండాలి, మర్డర్ ఫర్ గెయిన్.

గుర్నాథం:– (రెండు చేతులు నెత్తిన పెట్టుకొని) అయ్యబాబోయ్. ఈయన మళ్ళీ మొదటికి వచ్చాడండి బాబు...

డే. రా.:– (అప్పారావుతో) ఏంటి మర్డర్ ఫర్ గెయిన్? లిగేచర్ మార్కు శవం మెడ కుడివైపున ఆబ్లిక్‌గా వుంది. సూసైడ్ చిట్ కూడా వుంటే




మర్డర్ ఫర్ గెయిన్ అంటావ్.

గుర్నాథం:– అలా అడగండి. కాదు ... కడగండి.

అప్పారావు:– ఏంటి డేవిడ్ రాజు. లిగేచరు మార్కు మెడ కుడివైపున ఆబ్లిక్‌గా వుందా? అలా అయితే అది మర్డర్ కాదా?

(గుర్నాథంతో) ఒరేయ్ గుర్నాథం, శవం కంపు కొట్టకుండా అగరువత్తులు మళ్ళీ వెలిగించు. సెంటు తీసికొనిరా... అలాగే కాఫీ కూడా పట్రా.

(గుర్నాథం వెళతాడు)

డే. రా.:– చూసావా! ఈ పి.సి. 420గాడు ఇంకా రాలేదు. సాక్షులు, పంచాయితీదార్లని తీసుకురా అన్నా! వీడు పని నేర్చుకోడయ్యా. ఎంతసేపు ఎస్.ఐ. వెనకాల మోటరు సైకిలు ఎక్కి వాడి మీదా వీడి మీదా చాడీలు చెప్పడం తప్ప దమ్మిడి పని రాదు. వీడు కానిస్టేబులుగా ఎన్‌లిస్ట్ అయ్యాడు. కానిస్టేబులుగానే రిటైర్ అయిపోతాడు, ఎదుగు బొదుగు లేకుండా. సబ్ జైలులో వేప చెట్టులాగా.

(విసుగ్గా పచార్లు చేస్తుంటాడు)

ఫో.గ్రా.:– అయ్యా ఏడ్దుగారు... నా పని అయిపోయింది. నాకు సెలవ్ ఇప్పిస్తారా....

డే.రా.:– (విసుగ్గా) ఉండవయ్యా కాసేపు. మా కానిస్టేబులు రాని. నీ

అడ్రస్సు అదీ రాసుకుంటాడు. అన్నట్టు నీ చార్జీలు ఈ హోటలు వాళ్ళని అడుగు.

అప్పారావు:– అబ్బా! డేవిడ్ రాజు– ఇప్పుడు పోలీసోడివి అనిపించుకున్నావయ్యా! ఏది అలాగే ఇది సస్పీషస్ డెత్ అని ప్రొప్రయిటర్ని పిలిపించు. తక్కింది నేను చూసుకుంటాగా. ఈ చేత్తో ఎంత మంది పోలీసాఫీసర్లకి ఇళ్ళు కట్టించిపెట్టానయ్యా! నేనంటే కట్టుకో లేదుగాని... ఏది నువ్వు ఊ అను...

డే.రా.:– నువ్వుండవయ్యా! ఇది క్లియర్ కేస్ ఆఫ్ సూసయిడ్

(పిసి 420, గుర్నాథంలు చెరో వేపు నుండి ప్రవేశిస్తారు. గుర్నాథం అగరొత్తులు వెలిగించి గదిలో పెట్టివస్తాడు. గుర్నాథం చేతిలో సెంటు సీసాని నెమ్మదిగా తీసికొని అప్పారావు తన జేబులో వేసుకుంటాడు)

పి.సి.420:– (డేవిడ్ రాజుతో) ఎవ్వరూ రావంటన్నరండి. ఈయన ఎలా చచ్చేడో వాళ్ళకి తెలియదటండి. బయటకు వెళ్ళి పంచాయితీదార్ల గురించి అడిగితే ఎవ్వరూ రావడానికి ఒప్పుకోవడం లేదండి. వచ్చినా దేని మీదా సంతకం చెయ్యం. కోర్టులికి రాము అని షరతులు పెడుతున్నారండి.

అప్పారావు:– నేను ముందే చెప్పాను కదయ్యా ఎవ్వరూ రారని. మామ్మూలు కేసుల్లోనే రారు జనం. ఇక మర్డర్ కేసులోనా... (గుర్నాథం బిక్కమొహం వేస్తాడు)

డే.రా.:– ఇది మర్డర్ కేసు కాదయ్యా, క్లియర్...

అప్పారావు:– పోనీ సస్పీషస్ డెత్... అంటే అనుమానాస్పద మరణం.

డే.రా.:– కాదయ్యా! నూటికి నూరుపాళ్ళు ఆత్మహత్య.

గుర్నాథం:– ఉత్తరాలు కూడా వున్నాయ్‌కదండి.

అప్పారావు:– ఆ ఉత్తరాలు అతను రాసేడని నమ్మకం ఏమిటి? (గుర్నాథంని చూసి) నువ్వే అతన్ని చంపి ఆ ఉత్తరాలు రాసుండొచ్చు కదా!

గుర్నాథం:– నేనెందుకు చంపుతానండి...

అప్పారావు:– మొక్కుబడి... లేకపోతే ఏమిటి? డబ్బు కోసం... ఫైవ్‌స్టార్ లాడ్జిలో దిగినవాడి దగ్గర చిల్లిగవ్వ లేదు. (డేవిడ్‌రాజు వంక ఏమంటావ్ అన్నట్లు చూస్తాడు.)

డే.రా.:– చావాలని దిగినవాడు డబ్బెందుకు తెస్తాడు.

గుర్నాథం:– మరే! (భలేగా అడిగారన్నట్లు హెడ్‌ని చూస్తాడు)

అప్పారావు:– (గుర్నాథంని) నువ్వు కాసేపు నోరు మూసుకో. (డే.రా. చూసి) మరి ఉత్తరాలు రాసేడు అన్నారు కదా? లోపల పెన్ను లేదు?

డే.రా.:– (ఆలోచించి) ఉత్తరాలు హోటల్లో దిగకముందే రాసుండొచ్చు...

గుర్నాథం:– పక్క గదిలో వాళ్ళని ఎవరిని అయినా పెన్ను అడిగి ఉత్తరాలు రాసి తర్వాత పెన్ను ఇచ్చేసి వుండొచ్చు.

అప్పారావు:– (విసుగ్గా) అలా జరిగుండవచ్చు. ఇలా జరిగుండవచ్చు. అది ఆత్మహత్యని సమర్థిస్తారే గాని, హత్య ఏమో అన్న ఏంగిల్ నుండి ఆలోచిస్తే ఎంత బాగుండును.

డే.రా.:– (పిసి 420తో) నువ్వు ఎలాగయినా సరే సాక్షుల్ని పంచాయితీదార్లని తీసికొనిరా ... వెళ్ళు... (పిసి 420 వెళుతూ, చూసేవా హెడ్ ఎలా వర్రీ చేస్తున్నాడో అన్నట్లు చూసి వెళ్ళిపోతాడు)


ఫోటోగ్రాఫర్:– అయ్యా ఏడ్డుగారు. జవానుగారు వెళ్ళిపోయారండి.

డే.రా.:– మళ్ళీ వచ్చి నీ అడ్రస్సు రాసుకుంటాడులే.

ఫో.గ్రా.:– నా అడ్రస్సు తమ స్టేషన్‌లో వుందండి. తమ స్టేషన్ కేసులు అన్నిటికి ఎస్.ఐ.గారు నన్నే పిలిపిస్తారండి. నేను వెళ్ళిపోతానండి.

అప్పారావు:– వెళ్ళుదువుగానిలే... ఇంకా రీలుందా...?

ఫో.గ్రా.:– ఉందండి.




అప్పారావు:– ఏది ఏడ్డుగార్ని ఓ ఫోటో లాగించు. ఇదిగో డేవిడ్ రాజు ఓ ఫోటో దిగు. అయిడెంటిఫికేషన్ కార్డుకి పనికొస్తాది.

డే.రా.:– ఉండవయ్యా! ఇంక్వెస్ట్ అవ్వలేదు. శవాన్ని కోతకి పంపాలి.

అప్పారావు:– పంపొచ్చు లేవయ్యా! ఎందుకు కంగారు, గాబరా. నేను వున్నానుగా. నేను పక్కన వున్నప్పుడు ఎన్ని సెవాలొత్తే ఏటి. (ఫో.గ్రా.తో) ఇదిగో (డేవిడ్‌రాజుని సరిచేసి) సరిగ్గా తియ్యి, బ్రహ్మాండంగా పడాల.

గుర్నాథం:– (తనలో) పడాల పడాల అంటాడు. ఈడి బుట్టలో పడాలా? కాలు జారి కింద పడాలా?

అప్పారావు:– (గుర్నాథంతో) ఏయ్ – ఏంది ఆ సణుగుడు...

గుర్నాథం:– అబ్బే (కంగారుగా) అబ్బే... ఏం లేదు.

(ఫోటోగ్రాఫర్ డేవిడ్‌రాజుని ఓ ఫోటో తీస్తాడు.)

అప్పారావు:– ఇదిగో ఫోటోగ్రాఫర్‌గారు, ఏది మా గురువు డేవిడ్‌రాజుని, నన్ను ఓ ఫోటో లాగించు. గురూగారి ఫోటో ఒకటి మా ఇంట్లో తప్పనిసరిగా వుండితీరాల.

గుర్నాథం:– (తనలో) అమ్మా!... నెమ్మదిగా కాకా పట్టేసి ఆ రిపోర్టులు ఏవో మా మీద రాసేద్దాం అనా. నేనే ఏంటి తక్కువ తిన్నవాడ్ని.

(డేవిడ్ రాజుని, అప్పారావుని ప్రక్కప్రక్కన పెట్టి ఫో.గ్రా. ఓ ఫోటో తీస్తాడు.)

గుర్నాథం:– (డే.రా.తో) అయ్యా ఇలా బిగుసుకుపోయి ఫోటోలు తీయించుకొంటే బాగుండవండి ( బిగుసుకుపోయినట్టు నటించి చూపుతాడు) నా చిన్న తనంలో మా తాత చచ్చిపోతే తీసిన ఫోటో ఒకటి వుందండి. అందులో మా తాత శవాన్ని కుర్చీలో కూర్చోపెట్టి ఆ పక్కా, ఈ పక్కా, వెనకాల మా అమ్మా, నాన్న, చిన్నాన్నలు, మేనత్తలు, ఇంకా బంధుకోటి అంతా ఫోటో దిగారండి. కాని చిత్రం ఏటంటేనండి, ఆ ఫోటోలో అందరూ బిగుసుకుపోయి శవాల్లాగ వున్నారండి. కాస్తో కూస్తో చచ్చిపోయిన మా తాత ముఖంలోనే వుందండి జీవకళ. అందుకని ఏక్షన్ ఫోటో దిగాలండి. దాన్నే మా సినిమా వాళ్ళు వర్కింగ్ స్టిల్ అంటారండి. అంటే మన పని మనం చేసుకుపోతుంటే ఫోటోగ్రాఫర్ ఫోటో తీస్తాడండి. అంటే అప్పుడు మనం ఫోటో కోసం వున్నట్టు కాకుండా మన పనిలో మనం వుంటే యథాలాపంగా ఫోటో తీసినట్టు వుంటాదండి. మా భలేగా వుంటాదండి. నేను మద్రాసులో సినీ స్టుడియోలో పనిచేసినప్పుడు...

ఫో.గ్రా.:– ఇది మూవీ కెమెరా కాదయ్యా! స్టిల్ కెమెరా. మనిషి కదిలితే బొమ్మ చెదిరిపోతాది. శవాలకే ఫిట్టు...

గుర్నాథం:– మాకు తెలుసు లేవోయ్. ఇది శవాల కెమెరా అని. అందుకే నేను డైరెక్ట్ చేస్తాను. నువ్వు ఫోటో తియ్యి. (డేవిడ్ రాజుతో) అయ్యా ఏడ్డుగారు, ఏదో చెపుతూ ఇలా నడుస్తూవుంటే, కొంచెం వెనకాల అప్పారావుగారు వింటూ నడుస్తుంటారు.

(అలా చెప్పి ఎవరు ఎలా ఎలా నిలబడాలో ఫోజులు పెట్టి చూపెడుతుంటాడు)

అప్పారావు:- వెరీగుడ్... అలాగే లాగించేత్తే పోలే...

(డేవిడ్ రాజు ముందు ఏదో చెపుతూ నడుస్తుంటే వెనక అప్పారావు వింటూ నడుస్తున్నట్టుగా గుర్నాథం ఫోజు సెట్ చేస్తాడు)

ఫో.గ్రా.:- అ... అలాగే వుండండి. వర్కింగ్ స్టిల్‌లోనే స్టిల్ కావాల కదలకండి... చెదిరిపోద్ది ( కెమెరా క్లిక్ మనిపిస్తాడు)

(ఈలోగా అప్పారావు ఫోజులో నడక బాలన్స్ కుదరక ముందుకి డేవిడ్ రాజు మీదకి, బేలన్స్ చెదిరి డేవిడ్ రాజు ఫోటోగ్రాఫర్ మీదికి పడతారు)

గుర్నాథం:- నిక్షేపంలాంటి ఫోజు పాడుచేసావ్ గదయ్యా...

అప్పారావు:- నాకు అలా నిలబడటం బాలన్స్ కుదర్లేదు...

గుర్నాథం:- ఏడ్డుగారు ఎంచక్కా నిలబడ్డారు.

డే.రా.:- (మురిసిపోతూ) మరి మాకు అలవాటు, డ్రిల్లు అది చేస్తాం కదా - సివిలియన్‌లు మాలా నిలబడలేరు.

గుర్నాథం:- మళ్ళీ ప్రయత్నిద్దాంలెండి.

(గుర్నాథం మళ్ళీ డేవిడ్‌రాజు, అప్పారావుల ఫోజు సెట్ చేస్తాడు)

ఫో.గ్రా.:- (కెమెరా క్లిక్ అనిపించి) సారీ సార్. రీలు అయిపోయింది.

గుర్నాథం:- ఛ... ఛ... నిక్షేపంలాంటి స్టిల్ చెడగొట్టావ్ కదయ్యా?

అప్పారావు:- ఏడిశావ్‌లే... ఇదెక్కడి వర్కింగ్ స్టిల్‌రా బాబు. కాళ్ళు తిమ్మిరెక్కాయి.

డే.రా.:- (ఫోటో గ్రాఫర్‌తో) సర్లే నువ్వెళ్ళు ... ఫోటోలు తొందరగా పంపు. బిల్లు లాడ్జి ఓనర్‌కి పంపు.

అప్పారావు:- ఇదిగో ఫోటోగ్రాఫర్‌గారు మన స్టేషన్ తాలుక పాత బకాయిలు ఏవన్నా వుంటే ఇందులో కలిపి ఈ ప్రొప్రయిటర్‌కి పంపేయ్. (ఫోటోగ్రాఫర్ వెళ్ళబోతుంటాడు) ఇదిగో... మా గురూగారి ఫోటో బాగా కడుగు. బొమ్మ బాగుండాలి.

గుర్నాథం:- (తనలో) బాగా కడగాలట... బాగా కడగాలి. ఇదేమన్నా ఫిల్మా లేక మురికెత్తిన బట్టా? కాకాకి ఏం లోటు లేదు.

అప్పారావు:- (గుర్నాథంతో) ఏయ్... ఏంటి మాట మాటకి సణుగుడు.

గుర్నాథం:- అబ్బే ఏం లేదండి, ఇంకా ఎంతసేపా ఈ శవంతో అని.

అప్పారావు:- నా ఆలస్యం ఏమీ లేదు. అంతా ఈ ఏడ్డు బాబుదే. ఇవిగో కాగితాలు, కార్బన్లు, రెడీ గెట్టుక్కూర్చున్నాను. ఈ బాబు ఎప్పుడు రడీ అంటే అప్పుడే

డే.రా.:- నువ్వుండవయ్యా! కానిస్టేబుల్‌ని రాని, పంచాయితీదార్ల గురించి వెళ్ళాడుగా...

అప్పారావు:- పంచాయితీదారు ఎవుడొస్తాడు? అంతా టైం వేస్టగాని.

డే.రా.:- ఇదిగో అప్పారావు, ఎంత టైం అయినా ఫర్వాలేదు. కొత్త పంచాయితీదార్లు రావలసిందే. అంతేగాని, స్టాకు మీడియేటరుతో పంచాయితీ జరిపి నా ఉద్యోగానికి ముప్పు తెచ్చుకోను.


అప్పారావు:- (హెడ్‌తో) నీ ఉద్యోగానికి ముప్పు అయ్యే పని నేను ఎందుకు సెయ్యింతాను. మాట వరసకి నీ ఉద్యోగం పోయిందనుకో ఏడ్డు బాబు, నువ్వేటి సేత్తావ్... పెళ్ళాం పిల్లల్ని పోషించుకోడాన్కి, మగోడు అన్నాక ఏదో సెయ్యాలి కదా! ఇన్నాళ్ళు పోలీసు సర్వీస్ తర్వాత ఇప్పుడు కొత్తగా ఏం ఉద్యోగం సెయ్యగలవు... ఏం యాపారం సెయ్యిగలవ్. అందర్నీ డబాయించే బతుకే కదా మంది. ఏటి సేత్తావ్. నాలాగే పోలీసోళ్ళకి మీడియేటరు రిపోర్టులు శవ పంచాయితీ రిపోర్టులు రాయాల. అంతే గదా! మరప్పుడు నువ్వు నాకు కాంపిటీసనే కదా? నా కూడులోకి వాటాకి వచ్చినట్టే కదా! మరి అటువంటి బిజినెస్ కాంపిటీసన్ నాకు నేను కొనితెచ్చి పెట్టుకుంటానా... చెప్పు

(ఇంతలో ఫోన్ మ్రోగుతుంది. హెడ్ కానిస్టేబులు ఎత్తుతాడు)

డే.రా.:- (ఫోన్‌లో) హల్లో... హల్లో... అ ... అ... నేను డేవిడ్ రాజునే. ఏడ్డుగార్ని మాట్లాడుతున్నాను. (అప్పారావుని ఉద్దేశించి) స్టేషన్ నుంచి, డబ్బా రైటరు మాట్లాడుతున్నాడు (ఫోన్‌లో) చెప్పు.. చెప్పు.. ఏంటి కాలేజికి బందోబస్తా? డిగ్రీవాళ్ళకి పరీక్షలా... ఎంతమందిని... అరుగురుకి తక్కువ కాకుండా కానిస్టేబుల్స్‌ని కాలేజికి బందోబస్తుకి పంపాలా. అర్జంటుగా పంపమని ప్రిన్సిపల్‌గారు లెటరు రాసేడా? లేకపోతే పరీక్షలు జరిపించడం తన వల్ల కాదని అన్నాడా? .... పోనీ మానేయమనవయ్యా! అయన కాలేజికి అయనే పరీక్షలు జరిపించుకోలేకపోతే ఎలాగట... పైగా అరుగురికి తక్కువ కాకుండా పంపించాలా... మన దగ్గర అంత స్ట్రెంగ్త్ ఎక్కడుంది?

అప్పారావు:- నువ్వు కసిగాని పంపాలి...

డే.రా.:- (ఫోన్‌లో) చెప్పవయ్యా! ఇద్దరి కంటే ఎక్కువ మందిని పంపలేమని చెప్పు, అలా చెప్పి ఇద్దర్ని వెంటనే పంపు. నేను రావడానికి కొంచెం టైం పట్టేటట్టు వుంది. ఇంకా ఇంక్వెస్ట్ మొదలు పెట్టలేదు. ఇక ఫోన్ పెట్టేస్తా. ఇద్దరు కానిస్టేబుల్స్‌ని అర్జంటుగా కాలేజికి బందోబస్తుకి పంపు.




(డేవిడ్‌రాజు ఫోన్ పెట్టేస్తాడు)

గుర్నాధం: (హెడ్‌తో) అయ్యా! జవాన్‌గారు ఇంకా రాలేదు. నన్ను వెళ్ళి చూడమంటారా...?

డే.రా.: నువ్వెళ్ళి ఏం చేస్తావ్?

అప్పారావు: ఎల్లి ఏటి సెయ్యడానికి గాదు. ఎందుకొచ్చిన శవ జాగరణ అని. (గుర్నాధంతో) సరే నువ్వెళ్ళి కొంచెం మా మంచి చెడు చూడమని మా మేనేజరుగారితో చెప్పు

(గుర్నాధం వెళ్తాడు)

అప్పారావు: (డేవిడ్‌రాజుతో) శవాలంటే అందరికి అస్సయ్యమే. పోలీసోళ్ళకి మా మధ్యవర్తులకి తప్ప. అంతెందుకు శవాన్ని కోసేటప్పుడు తోటీ ఓడు పీకలదాకా సారా తాగేస్తాడు. శవం కంపుకున్నా ఆడి సారా కంపే అస్సయ్యంగా వుంటుంది. అయినా పక్కన వున్న డాక్టరుబాబు కిక్కురుమండు. అదే నువ్వు తాగి శవం దగ్గిరకెళ్ళు. ఎంటనే మీ ఎస్.ఐ.గారు మెమో రాసి ఆస్పటల్‌కి, డ్రంకెన్ సర్టిఫికేటు వచ్చేక కోర్టుకి పంపుతారు. ఈ లోపులోనే సస్పెన్సన్... అర్నెల్లు అరన్యవాసం...

డే.రా.: చెప్పక చెప్పక మా డిపార్ట్‌మెంట్ గురించే చెప్పేవ్... ఇప్పుడు చూడు నేను ఖాళీగా వున్నాను అనుకొంటారు చూసేవాళ్ళు. కాని మెంటల్‌గా ఎంత టెన్షన్! పంచాయతీదార్లు రావాలి, పంచనామా చెయ్యాలి. శవాన్ని పోస్టుమార్టంకి పంపాలి. ఇంత లేటు అయినందుకు డాక్టర్ని పెర్సనల్‌గా

కలవాలి.

అప్పారావు: (టకీమని) ఆయనగారు ఏసి ఇండెంటుకి అటెండవ్వాలి. అయినా రాజు ఈ తిప్పలన్నీ నీకు నువ్వు తెచ్చుకున్నయి గాని... దేవుడుగాని రాసేడా...? ఆ... స్టాక్ మీడియేటరు ... స్టాకు మీడియేటరు ... అని వచ్చినకాడ్నించి అంటున్నావ్‌గాని ఫ్రెష్ మీడియేటరు ఇప్పటికి వచ్చి దొరికాడా? అప్ప ఆరాటమే కాని బావ బతికేది లేదన్నట్లు... నువ్వారికినే హైరానా పడ్డమేగాని... శవాల దగ్గిరకి మధ్యవర్తిగా ఏ ఎర్రిబాగులోడు వస్తాడు చెప్పు...

డే.రా.: (విసుగ్గా) చూడు అప్పారావు! ఈ రిపోర్టులు రాస్తే వచ్చే పదికి పాతిక్కి ఆశపడుతున్నావ్! ఈ పూట గడిచి పోవడానికే చూసుకొంటున్నావ్ తప్పించి, అవతల నాకు వచ్చే బేడ్ రిమార్కు గురించి ఆలోచిస్తున్నావా? ఒక్క ఇంక్రిమెంటు పోయిందనుకో... లెక్కేట్టు... సర్వీసంత అయ్యేసరికి ఎంత అవుద్దో... వడ్డీతో కలిపితే ... వేలు... అంతేకాక నా కెరియర్‌లో ఓ బ్లాక్ మార్కు...

అప్పారావు: (అందుకొని) ఏంటి బాబు... ఏంటి... మధ్యవర్తి రిపోర్టు రాస్తే వచ్చే పదికి పాతిక్కి ఆశపడిపోతున్నానంటావా? అంతేగాని డిపార్ట్‌మెంటులో వున్న స్నేహం కాదంటావ్! కేవలం డబ్బుకే ఆశపడితే మా శ్రీకాకులం జిల్లా మొదలు ఈ జిల్లా వరకు నేను ఎన్ని మధ్యవర్తి రిపోర్టులు రాసేనంటావ్. ఇయన్ని లెక్క తీసి పబ్లిక్ చేత్తే కోర్టుల్లో వున్న మీ కేసులకి దెబ్బ అది కాని... నా పేరు గిన్నీసు బుక్కులో ఎక్కదా? ఆ బాబులు డబ్బులు పంపరా ...




ఆళ్ళిచ్చే డబ్బంతా మిలియన్లు, డాలర్లునూ... మరి నేను డబ్బు మనిసినే అయితే ఈ పని నేనెప్పుడో సేసీ ఓణ్ణి, అంతెందుకు... మీ హోంగార్డ్సులో సగానికి సగం మంది బాబులు లాయర్లే వుంటారు... ఆళ్ళకేటి లోటు... ప్రాక్టీసు లేకనా?... పైసలు లేకనా? అదంతా సర్వీస్ మోటో... నాకు అంతే...

డే.రా.: అప్పారావు, నీతో నాకు వాదన ఎందుకుగాని, ఎవరో ఇద్దరు కొత్త మీడియేటర్లు రాని, నిన్ను మూడో మీడియేటరుగా పెడతాను.

అప్పారావు: ఇద్దరెందుకు బాబు కొత్తోళ్ళు, ఒక్కడిని సూడండి సాలు. రెండు నేనుంటాను. మూడోవోడు కింద మా బొంతు సాయిగాడ్నో టీ కొట్టు అసిరిగాణ్ణో పెడతాను. ఆళ్ళిద్దరూ అయితే ఢోకాలేదు. అవసరం అయితే ఏ కోర్టునీ లెక్క సెయ్యరు. స్టేటుమెంట్లన్నీ గోడ కట్టినట్టే. మే సర్వీసు మోటో వాళ్ళం బాబు. రిజిస్ట్రేషన్ అంటే సెయ్యించలేదుగాని... నువ్వు స్టాకు మీడియేటర్లు అంటే అన్నావ్‌గాని మాకూ అసోసియేషనుంది. నేను దానికి ప్రెసిడెంటుని. టీ కొట్టు అసిరిగాడు సెక్రెట్రీ. బొంతు సాయి గాడు లేడా... రిచ్చా యూనియన్ ప్రెసిడెంటు, ఆడు కోసాధికారి, రిచ్చా యూనియన్ సొమ్ములు, మా అసోసియేసన్ సొమ్ములు అవసరాన్ని బట్టి అక్కడివి ఇక్కడ ఇక్కడివి అక్కడ సర్దుతుంటాడు... నువ్వు గవర్నమెంటు కేస్సు వాడుతున్నట్టు...

(ఇంతలో ఫోన్ మ్రోగుతుంది. డేవిడ్‌రాజు వెళ్ళి ఎత్తుతాడు)

డే.రా.: (ఫోన్‌లో) హల్లో .... హల్లో... ఎవరు డబ్బా రైటరా ... నేనే హెడ్ కానిస్టేబుల్‌ని మాట్లాడుతున్నాను... ఏంటి... చెప్పు... మంత్రిగారి ప్రోగ్రాం సడన్‌గా ఫిక్స్ చేశారా... కార్యకర్తలా ... బందోబస్తు కావాలా... ఏంటి ... ఓపెనింగా...? అదేలేవయ్యా ప్రారంభోత్సవం... దేనికి... ఆ... ఆ... వాటికా... ఏం పేరు... తెలుగు మహిళా లజ్జా సంరక్షిత కాలకృత్య సమావేశ భావన సమ్మేళనమా... అయ్యోగా... ఊరికి చివర్న మన పోలీసు గెస్టుహవుస్‌కి కేటాయించిన స్థలంకి దక్షిణంగా వున్న స్థలంలో కట్టిన మరుగుదొడ్లు... ఆ ...సరి... సరి... నేను రాలేనుగాని ... సెక్షన్ హెడ్ కానిస్టేబుల్ని... మరి ఇద్దరు కానిస్టేబుళ్ళని చూసి పంపు. ఇక్కడ ఇంకా ఇంక్వెస్ట్ మొదలవ్వలేదు. మీడియేటర్లు దొరకలేదు... స్టాకు మీడియేటర్లు వద్దన్నారుగా... ఈ సంగతి సి. ఐ.గార్కి చెప్పు... అంతగా అవసరం అయితే కంట్రోలు రూం సిబ్బందిని పంపుకుంటారు... ఇంక్వెస్ట్ అయిన వెంటనే వచ్చేస్తాను.

(ఫోన్ పెట్టేస్తాడు)

అప్పారావు: ఏంటి గురూ మంత్రిగారు... బందోబస్తు... ఓపెనింగ్ అంటావ్...

డే.రా.: (తల విదిల్చి) ఏం వుంది. మహిళా సంక్షేమ శాఖ మంత్రిగారు సడన్‌గా పక్క వూళ్ళో చుట్టాలింటికి పెళ్ళికి వచ్చారట. అఫీషియల్‌గా అలా పెళ్ళిళ్ళకి హాజరు అవ్వకూడదట. అందుకుని మన వూరి చివర అదే మా పోలీసు గెస్టుహవుస్‌కి ప్రపోజల్ పెట్టిన స్థలంకి దక్షిణంగా కడుతున్నారు కదా ఆడవాళ్ళ పాయఖానా దొడ్లు. అవి ఇంకా పూర్తికాకపోయినా మంత్రి గారి పర్యటన అఫీషియల్‌గా వుండాలని కార్యకర్తలు పట్టుపట్టి వాటిని ఇవాళ మంత్రిగారిచే ప్రారంభోత్సవం చేయిస్తున్నారు. దానికి అర్జంటుగా బందోబస్తు కావాలట... ఎలాగోలా చూసి పంపించమన్నాను. తప్పద్దామరి. అసలే సిబ్బంది కొరత. దానికితోడు మంత్రుల పర్యటనలకి బందోబస్తు, స్కూళ్ళు, కాలేజీలకి పరీక్షల బందోబస్తు, ధర్నాలకి, హర్తాళ్ళకి, రాస్తారోకో లకి బందోబస్తులు... వూరేగింపులకి బందోబస్తులు... జీతాలు తీసికొని రావడానికి బందోబస్తు... మా సిబ్బంది పెరగరు... ప్రతిదానికి బందోబస్తు ఇవ్వాలి. అసలు ఇటువంటి బందోబస్తులకి ఒక సెపరేట్ వింగ్ పెట్టాలి.

అప్పారావు: అదిసరేగాని గురూ... అదేదో పెద్ద పేరు చదివావు మహిళా... సమ్మేళనం... భవనం....

డే.రా.: ఓ అదా... ఆడవాళ్ళ పాయఖానా దొడ్లు, మంత్రిగారి ప్రారంభోత్సవం బాగోదు అని కార్యకర్తలు దానికి తెలుగు మహిళా లజ్జా సంరక్షిత కాలకృత్య సమావేశ భవన సమ్మేళనం అని పేరు మార్చి పాలరాయిమీద చెక్కించారట. దానికి బందోబస్తు... నన్ను అడిగితే టవున్ స్టేషన్స్‌లో క్రైమ్‌కి, ట్రాఫిక్‌కి... బీటుకి... జనరల్‌కి ఇలా డిటాచ్‌మెంట్లు వున్నాయే అలాగే బందోబస్తులకి ఒక డిటాచ్‌మెంట్ వుంటే బాగుండును.

అప్పారావు: సిబ్బంది లేదంటావ్... మళ్ళీ కొత్తదేదో పెట్టాలంటావ్.

డే.రా.: ఇటువంటి ఇబ్బంది తప్పించడానికి ఎలాగోలా సిబ్బందిని పెంచితే...

అప్పారావు: ఎలాగోలా అంటే ఎలా... ఇలా పెంచిన సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వడానికి గవర్నమెంటోడి దగ్గర సొమ్ములుండొద్దు.

డే.రా.: అలాగని ఇలా అరాకొరా సిబ్బందితో మేం చావాల్సిందేనా

అప్పారావు: అలా అడుగు... దేశానికి వున్న అన్ని సమస్యలు తీర్చడానికి ఈ అప్పారావు బుర్రలో సవాలచ్చ అయిడియాలు వున్నాయి. లేందల్లా ... అవకాశం... అదొక్కటే...

డే.రా.: అవకాశం అంటే...

అప్పారావు: అంటే ఆపర్ట్యునిటీ గురువా...! ఆపర్ట్యునిటీ అంటే అని మళ్ళా నీకు అనుమానం రావొచ్చు, అంటే ఏంటంటే ... అవకాశం... అంటే

ఆపర్ట్యునిటీ ... అంటే నీకు అంతా తికమక మకతికగా వుంటాది. ఇంక డొంకతిరుగుడు ఎందుగ్గాని పాయింటుకి వచ్చేస్తా. ఇప్పుడు నేను హోం మినిష్టరుని అయ్యే అవకాశం వచ్చిందనుకో

డే.రా.: అప్పుడు ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ షెడ్ దగ్గరే నీ ఆఫీసు పెట్టుకొంటావ్... శవ పంచాయతీలు జరుపడానికి...

అప్పారావు: అలా తీసిపారెయ్యకు గురువా! నిజానికి నేను సాదా పోలీసుని, నేనే గనక హోం మినిష్టరుని అయివుంటే, ఇమ్మిడియేటుగా రాష్ట్ర జనాభాకి, వైశాల్యానికి తగ్గట్టుగా పోలీసు బలగాన్ని పెంచుతా.

డే.రా.: ఇప్పుడేగా అన్నావ్! కొత్త సిబ్బంది జీతభత్యాలకి నిధులు లేవని.

అప్పారావు: కరెక్టే, అన్నాను. కాని నిధులు సంపాదిస్తాం, సంపాదన వున్న డిపార్ట్‌మెంటు అంటేనే ప్రజల్లోగాని ప్రభుత్వంలోగాని పలుకుబడి. మరి మీ పోలీసు డిపార్ట్‌మెంటుద్వారా గవర్నమెంటుకి సంపాదన ఏది? ఖర్చు తప్ప. ఉన్నోళ్ళకే జీతాలు ఇవ్వలేక సత్తుంటే ఇంకా కొత్త సిబ్బంది ఆళ్ళకి జీతాలు, టియేలు కొత్త పోలీసు స్టేషన్ పెట్టాలి అంటే, ఆటికి బిల్డింగులు కట్టాల, అలా కడితే కలక్టేరు ఆఫీసులా సరిపోద్దేటి? తుపాకులు కావాల,. తూటాలు కావాల, ఫోన్ కావాల, వైర్‌లెస్ కావాల, కొత్తగా ఓ పోలీసు స్టేషన్ ఎట్టాలంటే రెండు మూడు లచ్చలు సేత్తో పట్టుకోవాల, దాని తర్వాత దాని మెయిన్‌టైన్ కావల, అంతా కర్చే కదా గవర్నమెంటోడికి.

డే.రా.: ఖర్చు అని నువ్వే అంటావ్... బలగాన్ని పెంచాలని నువ్వే అంటావ్...?

అప్పారావు: నన్ను సెప్పనీ ఏడ్డు బాబు... కొత్త స్టేషన్ ఎట్టి బలగాన్ని పెంచాలంటే, అది ప్రజల కోసం అయినా మరి దాని కర్చు కోసం ప్రజల మీద పన్నేయాల, ఇలా పన్ను మీద పన్ను ఏసుకుపోతే ఒచ్చే ఎలచ్చన్‌లో ఈ గవర్నమెంటోడికి ఓట్లు పడవ్, రాళ్ళు పడతాయి. గవర్నమెంటు సతి కిలపడుద్ది. అందుకని ఏ గవర్నమెంటోడు కూడా పోలీసోళ్ళని పెంచరు. ఉన్నోళ్ళకే పదేసి పనులు అప్పగింతారు. కష్టం అయినా సుకం అయినా సెయ్యాల్సిందే. మిగతా ఉద్యోగుల్లా మీరు తిరగబడరు... డిసిప్లిన్... అలాగని వున్న ఉద్యోగాన్ని ఒదులుకొని నిరుద్యోగ సవుద్రంలో దూకి సావలేరు... అందుకని అంతా బాగానే వుండదని గవర్నమెంటోడు ఇప్పడున్న పది పనులుకి మరో పది పనులు కలిపి మొత్తం ఇరవై నువ్వే సెయ్యి అంటున్నాడు పోలీసోడ్ని. పోలీసోళ్ళ నడుములు ఇరుగుతున్నా, మనసులు కరగటంలేదు పెద్దోళ్ళకి.

(డేవిడ్ రాజు అసహనంగా తలగోక్కుంటూ పచార్లు చేస్తుంటాడు)

అప్పారావు: బుర్ర గోక్కోకు ఏడ్డు బాబు, వున్న నాలుగెంటుకులు వూడిపోవడమో, గోళ్ళరిగిపోడమో జరుగుద్ది. నేను పాయింటుకి ఒచ్చేత్తున్నాను. నేనే గనక హోం మినిష్టరును అయితే నేను గవర్నమెంటోడికి ఆదాయం సూపెడత. ఎలాగంటావేమో! ఎస్.ఐ. రేంక్ కాడ్నించి, ట్రాపిక్ కేసులుకి న్యూసెన్స్ కేసులకి స్పాటు ఫైన్ ఏసే అధికారం ఇచ్చేత్తాను. అలా ఒచ్చిన సొమ్ము ఓరానికి ఓసారి ట్రెజరీకి కట్టేమంటాను.


డే.రా.: అటువంటి అధికారంవల్ల ప్రజలు ఎక్కువ ఇబ్బందికి గురి అవుతారు. అధికార దుర్వినియోగం చేసే వాళ్ళు బయలుదేరతారు.

అప్పారావు: దానికి నేనొప్పను ఏడ్డుబాబు. దుర్వినియోగం సెయ్యాలని మనసులో అసలుండాలిగాని ఎలాగన్నా దుర్వినియోగం సెయ్యెచ్చు. దొంగలతో పరిసెయం వుంది గదాని మీరంతా దొంగతనాలు చెయ్యిస్తున్నారా? ఇక ప్రజల ఇబ్బంది అంటావా కోర్టులంట వాయిదా వాయిదాలకి తిరగలేక ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు. అందులో పోలిస్తే ఈ స్పాటు ఫైన్ ఎంత? ఈ స్పాట్ ఫైన్ లేకుంటే పెట్టే కేసులు మీరు పెట్టక మానేత్తన్నారా, ప్రజలు కోర్టులు చుట్టూ తిరగడం మానేత్తన్నారా? అంతేగాదు ఏడ్డుబాబు ఇందాక కాలేజీ ఓల్లు పరీచ్చలకి మంత్రిగారు ప్రారంభోత్సవానికి బందోబస్తు అడిగేరు. అలా బందోబస్తు అడిగినోళ్ళు అందరూ డబ్బు కట్టాల... కానిస్టేబులుకి గంట కింతని, అలా కట్టినోళ్ళకే బందోబస్తు, అంతేగాని అడిగిన పెతీ ఓడికి ఎక్కణ్ణుంచని ఇచ్చేది బందోబస్తు. దొంగతనాలు జరక్కుండా రైల్వే స్టేషన్‌కి కాపలా, ఆర్. టి.సి. కాంప్లెక్స్‌కి కాపలా, ట్రాఫిక్‌లో కాపలా, సినిమాహాళ్ళకి కాపలా, పరీచ్చలకి కాపలా, వూరిమీదకి మంత్రిగారు వస్తే కాపలా, ఊరేగింపులకి బందోబస్తు, ధర్నాకి బందోబస్తు, హర్తాళ్‌కి బందోబస్తు, ఘెరావ్‌కి బందోబస్తు, రాస్తారోకోకి బందోబస్తు, స్టేషన్లో సిబ్బందిని చూసే అడుగుతున్నారా ఈ బందోబస్తు అంతా? ఇలా అందరికీ బందోబస్తు ఇవ్వాలంటే పోలీసు సిబ్బంది తలారి రావుడి సంతానంలా పెరగాల. అందుకని డబ్బు కట్టినవారికే బందోబస్తు. అలా వచ్చిన సొమ్ముతో పోలీసు రిక్రూట్‌మెంట్ ఇత్తాదు గవర్నమెంటోడు. అందులోంచే జీతాలిత్తాం బత్తీలిస్తాం, టియే లిత్తం, స్టేషన్‌లు కడతాం, సిబ్బందికి క్వార్టర్లు కడతాం, జిల్లాకి ఒక గెస్ట్‌హవుస్ కడతాం, జీపులు కొంటాం, వాహనాలు కొంటాం, ఎలా వుంది ఏడ్డు బాబు మన ప్లాను. (మీసాల మీద చేతులు)

డే.రా.: ప్లాన్‌కేం బాగానే వుంది! కాని ఇంప్లిమెంటు అవ్వొద్దు?


అప్పారావు: అద్దదే నేననేది కూడా? అవకాసం నాకిచ్చి సూడండి, మొత్తానికి దేశాన్ని ఎలా మరామ్మత్తు సేత్తానో రెండు మూడు నెలల్లో! అంతెందుకు మీరంతా తలలు బాదుకొంటున్న నక్సలైట్ల గొడవ నెలా పదిరోజుల్లో ఎగరగొట్టేస్తాను.

డే.రా.: అయ్యబాబోయ్. ఇంక వూరుకోవయ్యా... ఏదో చెప్తున్నావ్ కదా



అని వూ కొడుతుంటే.. . వెనకటికి ఎవడో చెప్పాడట, టంగుటూరి మిరియాలు తాటికాయలంతని. అలాగుంది, నీ యవ్వారం. ఇంతమంది ముఖ్యమంత్రులు, పెద్ద పెద్ద ఐపియస్ ఆఫీసర్లు, ఇంత సిబ్బంది సంవత్సరాల తరబడి చక్కబెట్టలేక పోతుంటే నువ్వు నెలా పదిరోజుల్లో ఎగరగొట్టేస్తావా... ఎవరన్నా వింటే నీకు నాకు వైజాగ్ పిచ్చాసుపత్రికి ఎస్కార్ట్ ఇచ్చేస్తారు.

అప్పారావు: అదే ఏడ్డు బాబు! ఈ అప్పారావు కిటుకు. గొప్ప గొప్ప తెలివైన వాళ్ళందరూ ప్రజలకి పిచ్చోళ్ళలాగే కనపడ్డారు. మనమూ అంతే! నువ్వెప్పుడైనా ఏజన్సీ సర్వీసు సేసావా? ఎ.ఒ.పి. కేంపుకు గాని కూంబింగ్ ఆపరేషన్‌కి గాని ఎల్లేవా? లేదు. మరి నేను, కానివాడ మర్డరు కేసులో శవ పంచాయతీకి ఎల్లినప్పుడు దార్లో ఎ.ఒ.పి. కేంపులోనే రాత్రిళ్ళు మకాం ఎయ్యినేదా? తెల్లారి కూంబింగ్ ఆపరేషన్ ఓల్లతో నడవనేదా! అంతోటి దూరం మన పోలీసు జీపు ఏపాటి ఎల్తాది. నడకే గదా గతి, మరి నేనేటి గమనించాను. ఇదిగో ఇదో కోయగూడెం. నాలుగు గుడిసెలు, ఎనమండుగురు మనుషులూను, అరడజను సింతసెట్లు, మూడెకరాల కొండపోడునూ, అయ్యిందా, ఇక్కడనుండి ఓ నాలుగైదు కిలోమీటర్లు దట్టమైన అడివి, రెండు కొండలు, నాలుగు కొండవాగులు దాటి నడిచి ఎల్లు అక్కడో కోయగూడెం తగులుద్ది. అక్కడ రెండు గుడిసెలు, ఆరుగురు మనుషులు, నాలుగు సింతసెట్లు, ఇదో వూరు. ఇక్కడనుండి ఓ ఆరు కిలోమీటర్లు నాలుగు గుట్టలు,



రెండు వాగులు దాటెల్లు అక్కడో కోయగూడెం. గుడిసెలు, మనుషులు, సింతసెట్లు, సిన్న కొండపోదు మామ్మోలే. మరటువంటప్పుడు ఆల్లేకదా నక్సలైట్లుకి సెల్టరిచ్చేది. మరి ఆళ్ళనేం జేత్తన్నారు కూంబింగ్ ఆపరేషన్‌కి ఎల్లిన మనోళ్ళు...

డే.రా.: ఏం చేస్తున్నారు...?

అప్పారావు: ఏం జేత్తన్నారా? నంజికొడకల్లారా మీరే గదర అన్నలకి తిండెట్టి, సెల్టరిత్తన్నారు అని తంతున్నారు. ఆ రాత్రికి ఆళ్ళ ఇళ్ళకాడ మకాం ఏసి, ఆడి కోళ్ళని, ఆడి మేకల్ని కోసుకుతిని, ఆడిప్పసారా ఆడి జీలుగు కల్లు తాగి, ఆడి మంచం మీదే తొంగుంటున్నారు. తెల్లారి లేసి పక్కూరికి అడ్డే టపాకట్టమని ఈళ్ళ సామాన్లని ఆడి కావిడి కెత్తి మనోళ్ళు కాళ్ళు సేతులు వూవుకొంటూ, కబుర్లు సెప్పకుంటూ ఆడివి నడుత్తుంటారు. అదే నేటి కూంబింగ్ ఆపరేసనంటే? ఆళ్ళతో అలా నడిసినప్పుడు నా పై ప్రాణాలు పైనే పోనాయి. ఒక్క నక్సలైటు సాలు ఆళ్ళందరికీని ఏ బండెనకాలో నక్కి తుపాకి బారెట్టేడంటే ఒకళ్ళం మిగలం కదా...! అందరం పిట్టల్లా రాలి పోవడం తప్పించి (కాసేపు ఆగి) ఆ టపా తీసికొత్తున్న కొండోడి గురించి ఆగుండాలి గాని ఏ నక్సలైటైనా.... మా రాతలు బాగుండి బట్టకట్టేం

డే.రా.: హోం మినిష్టరువి అయితే మొత్తం నక్సలైటు సమస్య పరిష్కరిస్తాను అని చెపుతూ మళ్ళీ ఏదో సోదిలో పడ్డావే?

అప్పారావు: సోది కాదు సొదా కాదు, అసలు ఏజన్సీ లైఫ్ ఎలా వుంటుందో చెపుతున్నాను. పాయింట్‌కొస్తా, నేను హోం మినిష్టరుని అయితే మొత్తం రాష్ట్రంలో వున్న ఎ.ఒ.పి. కేంపులు అన్నీ ఎత్తేసి...

డే.రా.: అమ్మో! అలా ఎత్తేస్తే ఇంకేమన్నా వుందా. తీవ్రవాదులు విజృంభిం చరూ...

అప్పారావు: చరు... ఎందుకంటే అలా ఎ.ఒ.పి. కేంపులన్నీ ఎత్తేసేక ఇక్కడ నాలుగు గుడిసెలు, అక్కడ మూడు గుడిసెలు ఏసుకొని విసిరేసిన చింత గింజల్లా వున్న ట్రైబల్స్ అందర్నీ ఒక చోట చేర్చి వాళ్ళకి నాలుగైదు పట్టణాలు నిర్మించి పెడతాం. అలా తయారయిన ఒక్కొక్క వూరికి ఒక పోలీసు స్టేషన్, ఒక ఆసుపత్రి, స్కూలు ఇలా అవసరాలన్నీ తేలస్తాం. సొంత వూళ్ళో వాళ్ళు పోగొట్టుకున్న పొలాలకి రెట్టింపు పొలాలు ఈ గవర్నమెం టోడి వూళ్లో ఇస్తాం. మదుపెట్టి వ్యవసాయం చెయ్యిత్తాం, తోటలెయ్యిత్తాం, పదేళ్ళు పోయాక ఆళ్ళ కొత్త పంటలు ఆళ్ళు అనుభవించే అప్పుడు ఆళ్ళకి ఎట్టిన మదుపు వడ్డీ లేకుండా నెమ్మది మీద వసూలు చేత్తాం. పెతీ వూరికి సుట్టూ కాపలా, ఎవరు వత్తున్నారు ఎవరు పోతున్నారు అంతా గవర్నమెంటు ఓడి రికార్డులో వుంటది. చెల్లాచెదురుగా ట్రైబల్ వూళ్ళలో వుండబట్టేగదా తీవ్రవాదులకి ఆళ్ళ దగ్గర్నుంచి సెల్టర్.

డే.రా.:పూర్వంనుండి వస్తున్న ఆచార వ్యవహారాలు అన్నీ ఒక్కసారిగా వది లేసి, అలవాటు తప్పి వాళ్ళు రాగలరా?

అప్పారావు: ఆళ్ళు కోరిన సదుపాయం అంతా కొత్త వూర్లో గవర్నమెం టోడే చూత్తడు. ఆఖరికి కాల్చుకొనే సుట్ట ముక్క కూడా గవర్నమెంటోడే చూత్తాడు. ఇంక నొప్పేటి. అంతేగాదు ఆళ్ళతో జరిపే పెతీయపారం గవర్నమెంటోడే సూత్తాడు. మద్య దళారి వుండడు. ఈ దళారోడు లేకపోతే ఇక తీవ్రవాదికి పట్టేది.

డే.రా.: అయినా వాళ్ళు పాత వూర్లు వదలి కొత్త వూర్లు వస్తారంటావా? వచ్చిన వుంటారంటావా?

అప్పారావు: ఎందుకుండరు. అయినా తీవ్రవాదులు చెప్పే సిద్ధాంతాలు అన్నీ మంచియనీ, అవన్నీ ఆళ్ళ బుర్రకి ఎక్కాయనేనా ఆళ్ళు అన్నల మీటింగ్‌ల్లో తలలు వూపేది? కేవలం భయం. తీవ్రవాదుల చేతుల్లో తుపాకులు చూసి భయం! పోలీసోడు అయితే చట్ట ప్రకారం శిక్షింతాడు. తీవ్రవాది శిక్ష అనాగరికం. అందుకే వాడంటే భయం ఏడ్డుబాబు భయం. అలా అవసరం అయితే బయపెట్టి కొత్త వూళ్ళకి అలవాటు చేశామా రెండు మూడేళ్ళకి అంతా అలవాటు అయిపోద్ది. ఆళ్ళ మంచికే గదా ఏది సేసినా?

డే.రా.: అయినా కొత్తగా నాలుగైదు వూళ్ళు కట్టడానికి గవర్నమెంటు దగ్గర నిధులు వుండవద్దు!

అప్పారావు: ఏటి బాబు! ట్రయిబల్ ఏరియాల్లో ఆళ్ళకి ఇప్పుడు ఇళ్ళు, బళ్ళు కట్టడం నేదా గవర్నమెంటు. అది అక్కడ ఇక్కడ మానేసి ఒకే దగ్గర కడతాం. అయినా బాబు రాజు తల్చుకొంటే దెబ్బలకి కొదవా?! ... అలాగే నేను ఈ దేశానికి ప్రధాన మంత్రిని అయ్యేననుకో...!

డే.రా.: మళ్ళీ ఇదొకటా!?...

అప్పారావు: ఏం ... ఏడ్డు బాబు... ఈ దేశం బాగుపడ్డం నీకు ఇష్టం నేదా...

డే.రా.: ప్రధానమంత్రి పదవి అంటే మాటలా, దేశాన్ని పరిపాలించడానికి ఎంత అనుభవం కావాలి? ఎంత సమర్దత వుండాలి...?

అప్పారావు:- సమర్ధత అని మాత్రం అనకు ఏడ్డుబాబు. అది పెతీఓడి దగ్గర వుంటాది. సమర్ధత రాణించాలంటే అదురుష్టం వుండాల. అది మట్టుకు అందరి దగ్గర వుండదు. ప్రపంచంలో పతీ ఆడది తానే శీలవతిని అనుకుంటాది ఏడ్డుబాబు. ఆఖరికి టు నైంటీఫోర్ ఆడది కూడా పక్కన వున్న మరో టునైంటీ ఫోర్ ఆడదానితో తనని పోల్చుకొని తాను శీలవతిని అంటది. అలాగే పెతీ మగాడు తాను సమర్దుణ్ణే అనే అనుకుంటాడు.

డే.రా.:- మరి నేను అనుకోవడం లేదు..

అప్పారావు:- నీ మగతనం గురించి నా కెందుకు బాబు. నా సంగతి ఇను. నేను ప్రధాన మంత్రిని అయ్యేను అనుకో, అందరికి ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే ధర్మం. ఈ రాష్ట్రం ఎక్కువ ఈ రాష్ట్రం తక్కువ, ఈ మనిషి ఎక్కువ, ఆ మనిషి తక్కువ ఇటువంటివి జాన్తానై...

డే.రా.:- లేనిపోనివి కెలికితే చాలా గొడవలు అవుతాయి. గవర్నమెంటు పడిపోద్ది. మళ్ళీ లేవదు...

అప్పారావు:- (ఫోజుగా) పడిపోతే పడిపోనీ, హంసలా ఆర్నెల్లు చాలు, నాలుగు మంచి పనులు చేసి దిగిపోతాం. ఏటి సెయ్యకుండా ఎల్లకాలం వుండే కంటే సయ్యిం కదా! అయినా గవర్నమెంటు ఎందుకు పడిపోద్ది? ప్రజలకి సెప్పే విధంగా సెప్పాల చేసే ఇదంగా సెయ్యాల. అంతెందుకు హిందీని రాష్ట్ర బాష కింద....

డే.రా.:- ఆగవయ్యా, పోయిన హిందీ వ్యతిరేక ఉద్యమంలో ఓ స్టూడెంటు విసిరిన రాయి తగిలి ఈ కాలర్ బోను విరిగింది. సరిగ్గా అతుక్కో లేదు. ఇప్పటికి అప్పుడు అప్పుడు కలుక్కుమంటోంది. మళ్ళీ నువ్వేదో....

అప్పారావు:- అదే ఏడ్దు బాబు, చేసే ఇదంగా సెయ్యాలంటాను. అంతే గాని ఒకేసారి హిందీని అందరి నెత్తిన రుద్దుతానంటే ఎవడూరుకుంటాడు. మళ్ళీ కత మామ్మూలే. రైళ్ళు పట్టాలు తప్పతాయి. బస్సులు తగలడతాయి. అలాగేంటి ఇంప్లిమెంటేసను?....

డే.రా.:- మరెలాగ ఏంటి....?

అప్పారావు:- (తాపీగా) అలాగ అడుగు ఏడ్దు బాబు. హిందిని ఎవ్వరి నెత్తిన బలవంతంగా రుద్దం. కాని దేశ ప్రజకి ఒకే బాస కావాలి. సమగ్ర తకి.... (కొంచెం ఆగి) కనక ఈ సంవత్సరం హింది దేశం మొత్తం మీద ఒకటో తరగతి కుర్రోళ్ళకే పెడతాం అని గవర్నమెంటు సెప్పద్ది...

డే.రా.:- ఉ... చెపితే...?

అప్పారావు:- దేశంలో దేనికైనా యాజిటేసను సేసే ఒళ్ళు ఎవరు? కాలేజీ స్టూడెంటు కుర్రోళ్ళు.. మరి అళ్ళకి హిందీ లేదు కదా... ఉండెవ్వరికి... ఒకటో తరగతి కుర్రోళ్ళకి. అళ్ళు యాజిటేషను సేత్తరేటి.... సెయ్యరు.

డే.రా.:- నిజవే!...

అప్పారావు:- అవునా ఏడ్దు బాబు. అప్పుడు నెక్ట్స్ ఇయరు రెండో తరగతి వరకూ వుంటాది. అంటే ఇప్పుడు ఒకటో తరగతి కుర్రోడు అప్పుడు రెండు కొత్తాడు. అడికే వుందంటాం, అంటే అప్పుడుకి దేశం మొత్తం మీద స్టూడెంటు కుర్రాళ్ళు రెండో తరగతి వరకు హిందీ నేర్చేసుకున్నరన్న మాట... అంతేగదా. ఆ తర్వాత మూడో తరగతి, నాలుగో తరగతి అని ఇయాల ఒకటో తరగతి ఓడి మీదే పెంచుకుపోతం.... మరో పదిహేనేళ్ళ గడిత్తే దేశం మొత్తం మీద స్టూడెంటు కుర్రోళ్ళు డిగ్రీ లెవిలు వరకు హిందీ నేర్చుకుంటారు... మాట్లాడరు మరి.

డే.రా.:- అవునవును... (ఆలోచనగా) ఈ పద్ధతి బాగున్నట్టు వుందే.


అప్పారావు:- మరి... సొతంత్రం ఒచ్చి ఎన్ని పదిహేను ఏళ్ళయ్యింది. అయినా సమస్య తీరిందా ఏడ్దు బాబు... అంతెందుకు ఏడ్దుబాబు శవ పంచనామా రాయించడానికి మధ్యవర్తి దొరక్క నువ్వెంత అల్లాడి పోత న్నవు. నీ ఒక్కడిదేనా ఈ బాధ్యత. సుట్టుపట్లెవ్వరికి పట్టనేదు, సమయానికి నేనుండబట్టిగాని లేకుంటే ఏటి నీ గతి...?

డే.రా.:- సరేగాని నేను పిలవకుండా నువ్వెలా వచ్చావ్ ఇక్కడికి? శవపం చాయితి అని నీ కెలా...

అప్పారావు:- (చటుక్కున) తెలుసా అనిగడూ డవుటు... ఇది మరీ బాగుంది. ఇదిగో సూడు ఎఫ్. ఐ.ఆర్. కాపీ, (జేబులోంచి ఎఫ్.ఐ. ఆర్. కాపీ చూపెడతాడు) అడుగున ఏటి రాసుందో సూస్కో కోర్టుకి పంపినట్టు, సంబంధిత అధికార్లకి తలో కాపీ పంపినట్టు, శవ పంచాయితీ నిమిత్తం మీడియేటరు అప్పారావుకి ఓ కాపీ పంపినట్టు వుంది. అడుగున నీ సంతకం వుంది సొడుగుది, కావాలంటే సూస్కో ఏడ్దుబాబు...

డే.రా.:- (ఎఫ్.ఐ.ఆర్. చదివి) కొంప ములిగిందిరా బాబు! ఈ డబ్బా రైటరుగాడ్ని నమ్ముకొని వాడేం రాసినా కరెక్ట్‌గానే వుంటుందని చదవకుండా గుడ్డిగా సంతకం పెడితే జైలుకి వెళ్ళాల్సిందే కదా ప్రభువా? మీడియేటరుకి కాపీ పంపినట్లు రాసేడేంటి, ఉద్యోగానికి నీళ్ళు వదులుకోవల్సిందే గదరా భగవంతుడా... (ఆలోచనగా)కోర్టుకి వెళ్ళిన కాగితాలు ఎలా తెచ్చుకోవడం, కోర్టు గుమాస్తా సమన్లు ప్రింటింగ్ చేయించమన్నాడు... అవి తయారయి పోయాయి అని వుస్కా కొట్టి మన కాగితాలు తెచ్చేసుకొంటే .... మా ఆఫీసర్లకి వెళ్ళిన కాపీలు అయితే పర్వాలేదు... వెనక్కు తెచ్చుకోవచ్చు. మా వాళ్ళే కాబట్టి...

అప్పారావు:- అలా అనుకోకు... మీ ఒళ్ళు అయితే మట్టుకు ఇచ్చేస్తారేంటి ఊరికినే... గూబ గుయ్‌మనే ఇండెంటోటి తగిలిస్తారు. అలా తెచ్చిన కాగి




తాలు చింపేసి ఊర్కోకు...చిరిగిన ముక్కలన్నీ అంటించి నీ కాడ పనిచేసే కానిస్టేబులే నీకు మొగుడవుతాడు. ఆటిని నువ్వే సాయింగా తగలెట్టి బూడిద సేసి ఆ బూడిదని బూటుకాలుతో నలిపెయ్యాల.... ఎవిడెన్స్ లేకుండా... అదీ పోలిసోడి లచ్చనం. అయినా ఇప్పుడు బోధపడిందా నేనెలా ఒచ్చేనో ఇక్కడికి? కాని ఏడ్దుబాబు ఎఫ్.ఐ.ఆర్. కాపీ నాకు పంపినందుకు నువ్వు మీ డబ్బా రైటరు మీద ఫైరవ్వకు. ఏదో అలవాటు ప్రకారం రాసేడు. అతను పంపకపోతే మట్టుకు నేను రాలేనా ఏటి....?

డే.రా.:- ఎలా వస్తావ్-?

అప్పారావు:- ఎలాగేంటి డేవిడ్ రాజు, మంత్రిగారి ఎలికాప్టర్‌కి పది నిమ సాలు ముందు కాకులెలా వత్తాయి ఆకాశంలోకి. అలాగే శవం వున్నకాడికి స్టాకు మీడియేటరు అలాగే వత్తాడు!

డే.రా.:- నీకు నువ్వే స్టాకు మీడియేటరు అని చెప్పుకున్నావ్ కదా. ఇక బయిటోళ్ళు ఎలా ఒప్పుకుంటారు? ముందు నన్ను స్టేషన్‌కి ఫోన్ చేసి కోర్టుకు వెళ్ళేలోగా ఎఫ్.ఐ.ఆర్. వాపస్ వచ్చే ఏర్పాటు చెయ్యనీ.

(డేవిడ్ రాజు స్టేషన్‌కి ఫోన్ చేస్తుంటాడు)

అప్పారావు:- చూడు ఏడ్దు బాబు, కోర్టు గుమాస్తా ఎఫ్.ఐ.ఆర్. కాగి తాలు వాపస్ ఇవ్వకపోయినా నువ్వేటి గాబరా అయిపోకు. అయ్యెలా రావో నేను సూత్తాను. ఆ గుమాస్తా ఈక్‌నెస్ నాకు తెల్సు. అడు రాత్రుళ్ళు తొంగొనే టు నెంటీ ఫోర్ గుంట కొంప నేను సూపెడతాను. రాత్రికి దెబ్బేద్దువుగాని, అప్పుడు అదు గాదు అడ్ని పుట్టించిన బెమ్మ దేవుడైనా కాయితాలట్టుకొని మన కాల్లకాడికి రావల్సిందే. ఈ అప్పారావు బ్రయిన్ అంటే కరెంటు ట్రయిన్ లాంటిది. పాదరసంలా పరిగెత్తుద్ది..

(డేవిడ్‌రాజు లాభం లేదు కాగితాలు కోర్టుకు వెళ్ళిపోయాయి అన్న ఫీలిం గ్‌తో ఫోన్ పెట్టేసి వస్తాడు)

అప్పారావు:- దిగులు ఎట్టుకోకు ఏడ్దుబాబు. తెల్లారిటప్పటికి ఆ కాయి తాలు నీ చేతిలో వుంటాయి. అప్పుడు నువ్వే నమ్ముతావ్ నా బ్రెయిన్ పవరు. అంతేగాదు. నీలాంటి ఓడికి నాలాంటి స్టాకు మీడియేటరు గొడవ ఒదిలిపోవాలన్నా నేను ఈ దేశానికి ప్రైం మినిస్టరు అవ్వాల్సిందే. ఫారిన్ కంట్రీల్లో బిడ్డ పుట్టిన ఎంటనే అడి ఏలిముద్దరలు గవర్నమెంటు రికార్డుకి ఇచ్చేత్తారట అక్కడి ప్రజలు, మరి ఇక్కడ జననాల రికార్డులే ఇవ్వరు. మనో ళ్ళకి హక్కులు కావాల, బాధ్యతలు వద్దు. అదే మరి నేను ప్రైం మినిస్టరు అయితేనా... ఎండా కాలం సెలవల్లో రికాంగా గాలికి తిరిగే, ఈస్టూడెంటు కుర్రాళ్ళను అందర్ని దేశం మొత్తం మీద పోగేసి, అన్ని జాతులు కలిపేసి వందేసి మంది కింద గ్రూపులు ఇడగొట్టి, ఒక్కో రాష్ట్రంకి పంపుతాను. అలా పంపినోళ్ళకి కేంపు లెట్టి పొద్దుటే మిలిటరీ డ్రిల్లు. ఆ తర్వాత ఆనకట్టలు, ప్రోజెక్టులు కట్టడానికి, కాలవలు తవ్వడానికి లేబరు వర్కు.

ఎవరి కోసం చేత్తారు? అళ్ళ కోసం... అళ్ళ దేశం కోసం? డిగ్నిటీ ఆఫ్ లేబరు అంటే మరి అదే కదా? సాయంత్రంపూట ఆటలు, రాత్రి ఓ గంట లా క్లాసులెట్టి సట్టం అంటే ఏంటో అళ్ళకి సెప్పిత్తాం. పోలీసోడికి ఎలా ఉపయోగపడాలో పోలీసోడ్ని ఎలా ఉపయోగించుకోవాలో సెప్పిస్తాం! అప్పుడు పోలీసు అంటే వొక అవగాహనకొత్తారన్న మాట.

డే.రా.:- ఆ రోజు వచ్చే వరకు మాకీ పాట్లు తప్పవ్ గదా!

అప్పారావు:- అంతేగదా మరి. రోడ్డు మీద యూనిఫారంలో వున్న కానిస్టేబులు, ఓ సివిలియన్ గొడవ పడుతుంటే దారిన పోయే ప్రతిఓడు సంగతి తెల్సుకోకుండా గుంపుగూడి పోలీసోడే తప్పన్నట్టు సూత్తారు. పోలీసోణ్ణిదేగనక తప్పయితే పెద్ద గొడవ... రాస్తా రోకో... అదే సివిలియన్ తప్పయితే ఎవడి మట్టుకు ఆడు జారుకుంటారు తేలుకుట్టిన దొంగల్లా...

డే.రా.:- ఈ బాగోతం ప్రతిచోట జరుగుతున్నదే...!

అప్పారావు:- మరి ఈ బాగోతానికి ఎక్కడో ఒక సోట తెర పడాల్సిందే కదా...

(ఇంతలో పిసి 420, గుర్నాథం ఉస్సూరుమని వస్తారు)

డే.రా.:- (ఆత్రుతగా పిసి 420ని ఉద్దేశించి) పంచాయితీదార్లు దొరికారా?

గుర్నాథం:- (ఓపిక నశించి) దొరకడానికి అళ్ళేమన్నా రాళ్ళా? సిల్లు జేబులోంచి పడ్డ రూపాయలా? ఇదెక్కడి పోలీసు ఉద్యోగంరా దేవుడా, ఎన్ని ఏధులు తిరిగేం... కాళ్ళు నొప్పులు... నోరు నొప్పి...

పిసి 420:- (డేవిడ్‌రాజుతో) అడగాల్సిన వాళ్ళని అందర్నీ అడిగాం సార్. మీడియేటరుగా ఎవ్వరూ ముందుకి రావడం లేదు. కొంతమంది ఏ రిపోర్టు అన్నా రాసిస్తాం గాని కోర్టులుకి తిరగలేం అన్నారు. మరికొందరు అసలు సంగతి ఏంటో తెలీంది ఏ రిపోర్టు రాస్తాం అన్నారు.

డే.రా.:- (అసహనంగా) వాళ్ళని ఇక్కడికి తీసుకొస్తే సంగతి ఏమిటో చెప్పేవాళ్ళం కదా!

గుర్నాథం:- అది కాదండి. సంగతి అంటే (సీరసంగా) చచ్చిన వాడెందుకు చచ్చాడో అళ్ళతో చెప్పి చావలేదటండి (నేల మీద కూర్చుని కాళ్ళు నొక్కుకుంటూ).... ఓరిదేవుడా పోలీసు ఉద్యోగంలో ఇన్ని మతలబులు వున్నాయా? ఏదో డబాయింపు సెక్షన్ ఒక్కటే అనుకున్నాను. మమ్మల్ని చూసి కొందరు జనాభా లెక్కల వాళ్ళు అనుకున్నారు... కొందరు మున్సిపాలిటీవాళ్ళు అనుకున్నారు... కొందరు ఇంకేదో అనుకున్నారు.

అప్పారావు:- ఇదిగో ఏడ్డుబాబు, సీదంతా చేదస్తం. ఏదో శాస్త్రి పెకారం చేస్తే కుక్కపిల్ల పుట్టినట్టు... నేను వున్నాను మొగుడా అంటే వినిపించుకున్నావా... ఏది... ఇదే కాదు... ఈ పాటికి దీని తర్వాత మరో రెండు మూడు శవ పంచాయితీ రిపోర్టులు రాసి పడేసి ఒణ్ణి...




డే.రా.:- (విసుగ్గా) ఉండవయ్యా! ... ఉన్న ఒక్క శవంతోనే చస్తుంటే ఇంకా రెండుమూడు అంటావ్, వెనకటికి ఎవడో పెళ్ళి కొడుకు వెధవేడి దీవించాలి అన్నాడట.

పిసి 420:- సార్... ఏదో తొందరగా చెయ్యకపోతే ఎలాగ? ఎప్పుడనగా వచ్చాం. అసలింతకి మరో శవం కేసు స్టేషన్‌లో మన కోసం కూర్చోలేదని గ్యారంటీ ఏంటి?

(డేవిడ్ రాజు పిసి 420 వంక గుర్రుగా చూస్తాడు)

అప్పారావు:- రానీవయ్యా రానీ, నేనుండగా ఎన్ని సెవాలొస్తే ఏటి, మేనల్లుళ్ళు వుండాలిగాని, ఆ దేవుడు నాకు ఎంత మంది ఆడపిల్లల్ని ఇస్తే ఏంటి అన్నాడట ఎనకటికి ఒకడు.

గుర్నాథం:- అన్నిటి కంటే విచిత్రం... చచ్చినోడు తమకు ఎవరో తెలీదు. ఎలా చచ్చేడో, ఎందుకు చచ్చేడో అసలే తెలీదు. రిపోర్టులు ఏం రాస్తాం అన్నారండి ప్రజలు... ఎవరన్నా వాళ్ళ దగ్గరకు వెళ్ళి 'ఇదిగో ఇలా చస్తాం. పోలీసులు వస్తారు... అడుగుతారు... ఇలాగ రిపోర్టు రాయి' అని చెప్పి చచ్చిపోతారాండి. అలాగయితే మనం చచ్చిపోనిస్తామాండి... గొప్ప చిక్కొచ్చింది బాబు...

డే.రా: (సాలోచనగా) ఇప్పుడు ఏమిటి దారి...?

PC420: (స్వగతం) గోదారి

డే.రా: ఏమిటి?...

PC420: (కంగారుగా) అబ్బే...ఏం లేదు సార్!

గుర్నాధం: (స్వగతంగా) చచ్చినోడి చావుకి సరైన కారణం ఎవరు చెపుతారు (ఆలోచించి) చచ్చినోడే చెప్పాలి. ఆడికే కరెక్ట్‌గా తెలుస్తుంది...ఎందుకు చచ్చేడో...ఎలా చచ్చాడో...

(డేవిడ్ రాజు విషయం పాలుపోక అటూ ఇటూ తిరుగుతుంటాడు. అప్పారావు అతన్ని ఫాలో అవుతుంటాడు)

అప్పారావు: ఇటువంటి టైంలో సిగరెట్టు కాలిస్తే బ్రహ్మాండమైన అయిడియాలు వస్తాయ్ ( తాను ఒక సిగరెట్ వెలిగించి హెడ్‌కి ఒకటి ఆఫర్ చేస్తాడు)

డే.రా: నాకు అలవాటు లేదయ్యా!

PC420: సార్‌కి ఏ బేడ్ హేబిట్టు లేదు. ఇలాంటోళ్ళు మా డిపార్ట్‌మెంటులో అస్సలు లేరు.

అప్పారావు }
గుర్నాధం } (స్వగతంగా, ఆశ్చర్యంగా) ఎంత కాకా గాడివిరా బాబు!

డే.రా: అసలు ఈ శవాన్ని పంచనామా జరిపి ఇక్కడ నుండి పంపే వరకు నా మనసు మనసులో వుండదు. పంచాయతీదార్లు దొరకడం లేదు. నాకేం పాలుపోవడం లేదు.

గుర్నాధం: శవం చావుకి కారణం తెలిందే ఎవ్వరూ రావంటున్నారు సార్...

డే.రా: ఏముంది, శవం దగ్గర వున్న ఉత్తరాలు బట్టి ఆత్మహత్య...

గుర్నాధం: అలాగే చెప్పాం...! ఆ ఉత్తరం నకిలీదేమో! అసలు ఆత్మహత్యకి కారణం ఏమిటి అంటున్నారు సార్.

అప్పారావు: అసలు కారణం చచ్చిపోయినోడికే తెల్సు...

గుర్నాధం: అయితే శవమే చెప్పాల...

అప్పారావు: అదెలాగ?...

PC420: ఔను! అదెలాగ...

డే.రా: ఎలాగ...ఎలాగ...అవతల మంత్రిగారి ప్రోగ్రాం ఒకటి ఉంది.

(అందరూ నుదుర్లు రాసుకొంటు పచార్లు చేస్తుంటారు)

(ఇంతలో హోటలు రూం. నెం. 116 తలుపు నెమ్మదిగా తెరుచుకొని కేశవం శవం మెల్లిగా నడచి వస్తుంటుంది. జుత్తు రేగి మెడలో పసుపు రంగు నైలాన్ త్రాడు వేలాడుతుంటుంది)

అందరూ: (చటుక్కున) అయ్యా బాబోయ్...శవం...శవం నడిచి వస్తున్నది.

గుర్నాధం: నిజంగా చావలేదేమో...!

అప్పారావు: చావక పోవడం ఏమిటి...నేను...మనం కళ్ళారా చూసాం కదా...

PC420: ఔను కళ్ళారా చూసాం...

డే.రా: ఫోటోలు కూడా తీయించామ్...

గుర్నాధం: మరెలాగ వస్తున్నాడు...కొన ఊపిరితో ఉండగా మనం...

అప్పారావు: నువ్వేగా పోలీసు రిపోర్టు ఇచ్చింది.

గుర్నాధం: ఔనవును...నేనే రిపోర్టు చేసింది.

(శవం అడుగులో అడుగు వేస్తూ కారిడార్ మధ్యకు వస్తుంది)

కేశవం: (నెమ్మదిగా) నేను నిజంగానే చచ్చిపోయాను.

డే.రా: మరి ఇలాగ వచ్చావ్ ఏమిటి?

అప్పారావు: అసలు ఎందుకు సచ్చిపోయావు...?

కేశవం: ఈ వ్యవస్థ చూశ్శేక...

గుర్నాధం: అంటే

కేశవం: అంటే గింటే ఏమి లేదు. నేను నిజంగానే చచ్చి పోయాను. జీవితం మీద విరక్తి కలిగి, ఈ వ్యవస్థ మీద అసహ్యం వేసి ఆత్మహత్య చేసుకున్నాను.

గుర్నాధం: ఎలా లేచి వచ్చావ్?...

అప్పారావు: ఎందుకు లేచి వచ్చావ్?...

కేశవం: శవ పంచాయతి జరుపుదామని

డే.రా: శవం, శవ పంచాయతి జరపడమా...? అదెలా సాధ్యం?

కేశవం: మరెందుకు ఇంతసేపు శవ పంచాయతీ జరపలేదు.

డే.రా: పంచాయతీదార్లు దొరక్క....

అప్పారావు: (డేవిడ్ రాజుతో) అలా అనకు ఏద్దు బాబూ. నేను లేనేటి?

డే.రా: (అప్పారావుతో) నువ్వు స్టాకు మీడియేటర్‌వి. (కేశవంతో) ఫ్రెష్ మీడియేటర్ దొరక్క.

కేశవం: దొరకరు...ఈ కర్మభూమిలో ఎవ్వరూ తమంతట తాము మీడియే టర్లుగా రారు.

గుర్నాధం: నిజం చెప్పావ్...నేను, (PC420ని చూపించి) ఇతను ఎంత కష్ట పడ్డాం మీడియేటర్లు దొరక్క...

PC420: నిజం...ఎవరిని అడిగినా మాకు తెలియదు...మాకు తెలియదు...

గుర్నాధం: చచ్చిపోయినోడు ఎందుకు చచ్చిపోయినాడో కారణం ఏమిటో తెలియక ఏం రాస్తాం అని కొందరు..., కోర్టులు...పోలీసోళ్ళు–వీళ్ళ చుట్టూ తిరగలేమని మరికొందరు!

PC420: ఎవరి మట్టుకు వాళ్ళు ఎస్కేప్ అయిపోయారు...

కేశవం: అవును. నాకు మీ శ్రమ అంతా తెలుసు. ఈ దేశం నిండా ఎస్కేపిస్టులే. ఎవరో ఒకరు త్యాగం చేస్తే ఆ త్యాగఫలం అనుభవించడానికి మాత్రం అందరూ తయారే...

అప్పారావు: సొతొంత్రం కోసం జైలుకెళ్ళినోడు ఒక్కడూ లేడు ఇవ్వడు పద వుల్లో...మంత్రిపదవి అంటే మట్టుకు నాకు నాకు అంటూ తయారు...

కేశవం: ఇప్పటికీ మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ మళ్ళీపుట్టి తమ కష్టాలు గట్టెక్కించాలని కోరుకుంటారు. కానీ ఆ పుట్టే శివాజీ తమ ఇంట్లో పుట్ట కూడదు...పక్కింట్లో పుట్టాలని కోరుకుంటారు. చిత్రంగా లేదూ...!

అప్పారావు: అవును మరి! తమ ఇంట్లో పుట్టి పితూరీ లేవదీస్తే ఎలా? కోర్టులూ... జైళ్ళూ... పోలీసులూ అర్థరాత్రి రెయిడ్ చేసి ఇల్లు సెర్చి చేస్తారు. అందుకని శివాజీ పక్కింట్లోనే పుట్టి పోరాడి అవస్థపడాల, తమకి మాత్రం ఫలితం కావాల.

కేశవం: అటువంటి వ్యవస్థలో అవస్థపడుతున్న మిమ్మల్ని చూసి ఇక తప్పక శవం అయిన నేను లేచి వచ్చాను, శవ పంచాయతీ జరుపుకోడానికి. శవ పంచాయతీదార్లలో ముఖ్యుడుగా నేనే వుండి, నా శవం మీద పంచాయతీ జరుపుకోడానికి వచ్చాను. పొద్దుటి నుండి పంచాయతీదారుల కోసం డేవిడ్ రాజు పడుతున్న అవస్థ... PC420, గుర్నాధం పడుతున్న అవస్థ, మీడియే టర్ అప్పారావు పడే తపన...

అప్పారావు: సర్వీస్ మోటో...

కేశవం: అదే... అవన్నీ చూసి ఇక తప్పనిసరి పరిస్థితుల్లో నాకు నేనే రావలసి వచ్చింది. నిజానికి నా చావు గురించి నాకే బాగా తెలుస్తుంది కనుక. అందుకే అది చెప్పడానికే నేను స్వయంగా వచ్చా.

డే.రా: అసలు నువ్వెందుకు ఆత్మహత్య చేసుకున్నావ్?...

కేశవం: చెప్పాను కదా! ఈ వ్యవస్థ మీద అసహ్యం వేసి...

PC420: అదేదో కొంచెం అర్థమయ్యేలా చెప్పవయ్యా స్వామి!

కేశవం: నా విషాద చరిత్ర అంతా క్లుప్తంగా చెబుతాను. ఆ తరువాత– డేవిడ్ రాజు నువ్వు శవ పంచాయతీ మొదలుపెట్టు. రెండు మూడు పంచాయితీదార్లుగా అప్పారావు, గుర్నాధం వుంటారు. మొదటివాడుగా నేనే వుండి అన్ని రిపోర్టులో స్వయంగా నేనే రాస్తాను.

అప్పారావు: నేను దగ్గరుండి సెప్తాను...


డే.రా: అసలు సంగతి చెప్పనీ...

PC420: మధ్యలో ఎవరూ అడ్డు తగలకండి.

అప్పారావు: అసలు ఆత్మహత్యకు కారణం చెప్పండి...

గుర్నాధం: అడ్డు తగలద్దన్నారా...

కేశవం: (నెమ్మదిగా) అంతా వినండి... సావధానంగా వినండి... నేను పెద్ద చదువులే చదువుకున్నాను. చదువుకునే రోజుల్లో మా క్లాస్‌మేట్‌ని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. ఆమె అందం మాటల్లో చెప్పలేను. ఆమె ఎంత అందగత్తె అంటే... నిజానికి అంతటి అందగత్తె ఈ ప్రపంచంలో మరొకర్తె లేదు. ఎంత గొప్ప శిల్పి అయినా, చిత్రకారుడు అయినా ఆమె రూపాన్ని యథాతథంగా మలచలేని అద్భుత సౌందర్యరాశి ఆమె. నేను నా చదువుకి తగిన ఉద్యోగంలో చేరి నా భార్యతో ఒక ఊళ్ళో స్థిరపడ్డాను. ఏ బాదరబందీ లేదు. ప్రేమించిన అందగత్తె భార్య. అవసరాలకు అందమైన ఆదాయం. జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగానే వుంది...



అప్పారావు: మరెందుకు ఆత్మహత్య?

గుర్నాధం: అడ్డుతగలొద్దు అంటే నువ్వేంటయ్యా పానకంలో పుడకలా..

అప్పారావు: అదే ఇన్వెస్టిగేషన్ అంటే...కావాలంటే డేవిడ్ రాజుని అడుగు.

(కదూ అన్నట్లు డేవిడ్ రాజును చూస్తాడు)

(డేవిడ్ రాజు మాట్లాడవద్దు అన్నట్టు సైగ చేస్తాడు)

డే.రా: (కేశవంతో) చెప్పండి...

కేశవం: చెప్పానుగా... జీవితం ఆనందంగా గడుస్తున్నదని! (కొంచెం ఆగి) కస్తూరి మృగానికి తన దగ్గరవున్న కస్తూరే మృత్యువు అన్నట్లు... నా భార్య సౌందర్యమే ఆమె పాలిట మృత్యువు అయింది.

PC420: అదెలాగా...

కేశవం: నా భార్య అద్భుత సౌందర్య రాశి అని చెప్పానుగా... నేను పని చేస్తున్న ఊళ్ళో వాళ్ళందరికీ నా భార్య అందమే చర్చనీయాంశమయింది. కొందరు నన్ను చూసి అసూయ పడేవాళ్ళు. మరికొందరు బహిరంగంగానే అటువంటి భార్య దొరికినందుకు నన్ను అభినందించేవాళ్ళు. నా భార్య ప్రతి శుక్రవారం సాయంత్రం బాలా త్రిపుర సుందరి గుడికి పూజకు వెళ్ళేది. అప్పుడు చూడాలి ఊళ్ళో సందడి. ఆమె గుడికి వెళ్ళే దారిలో ప్రజలు తీర్థంలా మూగేవారు. బజారులో కిళ్ళీ కొట్లు, కిరాణా కొట్లు, బట్టల కొట్లు, బంగారం కొట్లు వాళ్ళు ఒక్కరేంటి అందరూ వ్యాపారాలు మానుకొని ఆమె కనుమరుగు అయ్యే వరకు గుడ్లప్పగించి చూసేవారు. ఇక గుడిలో ఒకటే రద్దీ, దేవతా దర్శనం కోసం కాదు, నా దేవి దర్శనం కోసం (కొంచెం సేపు ఆగి) గుడి ముందు జనం అలా వుంటే గుళ్ళో కుర్ర పూజారి ప్రసాదం ఇచ్చే మిష మీద కావాలని ఆమె చేతుల్ని తాకేవాడు. ముసలి పూజారి మంత్రాలు మరింత ఎక్కువ సేపు చదివేవాడు. ఇదంతా ఆమె నాకు చెపుతుంటే నాకు గర్వంగా... ఆనందంగా వుండేది...

కాని... కాని... ఆ ఆనందం నా జీవితంలో ఎంతో సేపు లేకుండా చేసాడు ఆ దేవుడు... రెట్టింపు దుఃఖాన్ని మిగిల్చాడు (కేశవం గొంతు పూడుకు పోయింది)

డే.రా: ఏమయ్యింది...

అప్పారావు: తర్వాత ఏమయ్యింది...

(PC420, గుర్నాధం సస్పెన్స్ భరించలేనట్లు అసహనంగా అటు ఇటు తిరుగుతారు)

కేశవం: ఏమయింది, నా జీవితం చీకటి అయింది. కటిక చీకటి అయ్యింది.

(ఏడుస్తాడు)

PC420: (అసహనంగా) అబ్బా... చెప్పాక ఏడవ్వయ్యా...

గుర్నాధం: (అనునయంగా) పోనీ పూర్తిగా ఏడ్చి అయినా చెప్ప..

అప్పారావు: అంతేకానీ మధ్యమధ్య ఏడవకయ్యా... చెప్పడం... ఏడవడం... చెప్పడం... ఏడవడం.. . ఇదేం బాగోలేదు.

డే.రా: (కేశవంతో) తమాయించుకుని చెప్పండి... ఆ తరువాత ఏమయింది?

కేశవం: (దుఃఖం అవుకుని) మా ఊరి ఎమ్మెల్యే తమ్ముడు జులాయి రకం... ఒట్టి జులాయి వెధవ.

అప్పారావు: ఇంచుమించు అందరు ఎమ్మెల్యేల తమ్ముళ్ళు అంతేలేవయ్యా! అసలు సంగతి చెప్ప

కేశవం: వాడి దృష్టిలో పడింది నా భార్య. ఆమె అందం వాడికి పిచ్చెక్కించింది. ఆమెని ఆకర్షించాలని, ఆమెతో పరిచయం చేసుకోవాలని రకరకాలుగా ప్రయత్నించేవాడు. అందులో భాగంగా ప్రతి శుక్రవారం సాయంత్రం నా భార్య గుడికి వెళ్ళే సమయంలో వాడు గుడి నుండి బజారుకి, బజారునుండి గుడికి వస్తూ పోతూ తన టాపులేని జీపుమీదో, మోటారు సైకిల్ మీదో రకరకాల ఫీట్లు చేసే వాడు నా భార్యని ఆకర్షించాలని. అందులో భాగంగా చేతులు గాల్లో ఎత్తి సిగరెట్టు వెలిగించుకోవడం, విపరీతమైన వేగంతో జీపు నడపడం, స్టీరింగ్ వీలు వదిలేయడం, కాలరు సర్దుకోవడం ఇలా చేస్తూ ఒక సాయంత్రం విపరీతమైన వేగంతో, స్టీరింగ్ వీలు వదిలి జీపు నడుపుతూ సిగరెట్టు వెలిగించే ప్రయత్నంలో నా భార్యని తన జీపుతో నడిబజార్లో గుద్దిం చేశాడు... జీపు ఆమెమీదనుండి వెళ్ళిపోవడంతో క్షణాల్లో ఆమె ప్రాణాలు గాల్లో కలసిపోయాయి. ఎందర్నో ఆకర్షించిన ఆమె సౌందర్యం మరుక్షణంలో మాంసంముద్దగా నెత్తురు మడుగుగా నిలిచిపోయింది. అంతవరకు రంగుల్లో వున్న నా జీవితం క్షణాల్లో చీకటి అయిపోయింది. కటిక చీకటి అయిపోయింది.

(ఏడుస్తాడు)

అప్పారావు: (విచారంగా) ప్చ్... ప్చ్...


డే.రా.: అరరే ఎంత పని జరిగింది.?


PC420: (ఆవేశంగా) ఆ ఎం.ఎల్.ఎ. తమ్ముడుగాడ్ని ముక్కలు విరగదీసి...


గుర్నాధం: ఏటి ఎం.ఎల్.ఎ. తమ్ముడ్నా? (నీవల్ల కాదు అన్నట్లు చూస్తాడు)

డే.రా.: తర్వాత ఏమయింది? (కేశవం ఏడుస్తుంటాడు)

అప్పారావు: ఆ ఏముంటుంది అంతా మామ్మూలే... పోలీసులు ... ఇంక్వెస్ట్... కోర్టులు... ఎం.ఎల్.ఎ. తమ్ముడు మాత్రం ఆ టైంకి అక్కడ లేను హైదరాబాద్ ఎం.ఎల్.ఎ. క్వార్టర్సులో వున్నాను అని ఎలిబీ





హరికథేవిటి? కావలిస్తే గిరికథ కూడా చెప్తానని అప్పటికప్పుడు అశువుగా పార్వతీ కళ్యాణం హరికథగా చెప్పే, ఒక్క తెలుగు లోనే ఏవటి, ఇంగ్లీషులో కూడా చెప్తానని ఇంగ్లండులో ఇంగ్లీషులో హరికథ చెప్పి, ఒక్క చేత్తోటే ఏవిటీ అని, తలా రెండు చేతులూ రెండు కాళ్ళూ వీటన్నిటితోటీ ఏక కాలంలో మొత్తం అయిదు తాళాలు వేస్తూ పాట పాడీ, మైకులు లేని ఆ రోజుల్లో 'శంభో' అని మొత్తం విజయనగరం విజయనగరం తా వినిపించే కేకవేసి హరికథ చెప్పే, అందరినీ సమ్మోహితుల్ని చేసిన హరికథ పితామహ శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారిది విజయనగరం. విజయనగరంలో వున్న కోవెల వీధికీ, ఆయన పేరుకీ చాలా సన్నిహిత సంబంధం వుంది.

నారాయణదాసుగారి జీవితాన్ని శృంగార సర్వజ్ఞం అనే పేరుతో మంచి రసవత్తర గ్రంథంగా వ్రాశారు శ్రీ యస్వీ జోగారావు గారు. ఆ గ్రంథం అందుకొని దానిపై తన అభిప్రాయం తెలియబరుస్తూ చివరగా శ్రీశ్రీ ఇలా వ్రాశారు.

మీ గ్రంథంలో క్రొందనమంతా నాయక సంచరణంలో వుంది. ఈ కావ్యం రచించి విజయనగరం కోవెల వీథికో వెల నిర్దేశించిన మీ ప్రజ్ఞను ప్రశంసిస్తున్నాను–

– పోలాప్రగడ

సృష్టించుకొంటాడు బాబు. అది నిజమే అని మరి కొందరు ఎం. ఎల్.ఎ.లు వత్తాసు పలుకుతారు... మెజిస్ట్రేటు బాబు ... మనకి తెల్దా... కేసు కొట్టేస్తారు అంతే... (కేశవంతో) అంతేనా బాబూ...?

కేశవం: (దుఃఖం నుండి తేరుకొని) అంతా కాదు కొంతవరకు అంతే...

డే.రా.: తర్వాత ఏం జరిగింది...

కేశవం: జరిగింది తెలిసి నేను పోలీసు రిపోర్టు ఇచ్చాను. పోలీసులు పాపం నా రిపోర్టుకంటే ప్రత్యక్ష సాక్షుల రిపోర్టు బలంగా వుంటుంది అని నేర స్థలానికి వచ్చి ప్రయత్నించారు. లాభం లేకపోయింది. ఎవ్వరూ చూడలేదు అన్నారు. గత్యంతరం లేక పోలీసులు నా రిపోర్టునే కేసు కట్టారు.

డే.రా.: తర్వాత...

కేశవం: తర్వాత ఏముంది. ఇప్పుడు నువ్వు పడుతున్న పాట్లు అప్పుడు వాళ్ళు పడ్డారు.

అప్పా: అక్కడ దరియాప్తు అధికారి కూడా ఈ బాబులాగే చాదస్తుడు అయితే స్టాకు మీడియేటరు కాదని బజారులో ఆ షాపు ఈ షాపు తిరిగి వుంటాడు. ఆళ్ళేమో నేను సూడలేదంటే నేను సూడలేదని తప్పించుకొని వుంటారు... అంతేనా బాబు.

(కేశవం అవును అన్నట్లు తల వూపాడు)

PC420: ముద్దాయిని అరెస్టేశారా...?

గుర్నాథం: (కంగారుగా) ఏంటి ఎం.ఎల్.ఏ. తమ్ముడ్నా... అరెస్టా...? శివరామకృష్ణా థియేటరు ధ్వంసం చేసిన...

డే.రా.: (కోపంగా) ఇప్పుడు ఆ గొడవెందుకు...

అప్పారావు: పోలీసోడంటే పెతీ ఎదవకి లోకువ (గుర్నాధంని చూసి)

కేశవం: ఆ ఎస్.ఐ.గారు అందరిలాంటి వాడు కాదు, మొండిరకం, వెంటనే ఎం.ఎల్.ఎ. తమ్ముడిని అరెస్టేసి...

గుర్నాథం: జామీనుమీద, పోలీసు జీపులో ఇంటికి దిగబెట్టి వుంటారు.

కేశవం: అదేం కాదు, ఎస్.ఐ. గట్టి పిండం, రిమాండుకి పంపారు.

అప్పారావు: (కేశవంతో) సాక్షుల సంగతి చెప్పలేదు.

కేశవం: ఏముంది... ప్రతి శుక్రవారం గుడికి వెళ్ళే నా భార్యని గుడ్లప్పగించి చూసే జనం అంతా నేను చూళ్ళేదు అంటే నేను చూళ్ళేదు ఏక్సిడెంట్ ఎలా జరిగిందో అసలు చూడేలేదు అన్నారు. సాక్ష్యం సంగతి దేవుడు ఎరుగు, అసలు శవ పంచాయతీకే రాలేదు.

గుర్నాథం: నే చెప్పలే... ఎం.ఎల్.ఎ. అంటే పవర్‌ఫుల్...

అప్పారావు: అలాగయితే అపోజిసన్ వాళ్ళూరుకుంటారేంటి? (కేశవంతో) ఆళ్ళెలా వూరుకున్నారు కే"శవం" బాబు?

కేశవం: ఏముంది. ఇండియన్ మెంటాలిటీ, ఎం.ఎల్.ఎ.కి సంబంధించిన జనం మేం చూళ్ళేదు అన్నారు. అపోజిషన్ వాళ్ళు పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగలేం అని చూళ్ళేదు అన్నారు. మొత్తానికి అందరూ మేం చూళ్ళేదు అంటే మేం చూళ్ళేదు అన్నారు.

అప్పారావు: న్యాయదేవత కళ్ళకి గంతలు కట్టుకొంది...

కేశవం: నేను కాలేజీ మాగజైన్‌లో రాసిన గేయం గుర్తుకొస్తున్నది...

అప్పారావు ఏంటది

కేశవం: (బిగ్గరగా) ధనవంతుడు, ధనహీనుల్ని; బలవంతుడు బలహీనుల్ని
దోచుకుతింటున్న ఈ సమాజం నగ్నత్వాన్ని
కళ్ళారా చూడమని నేను న్యాయదేవత గంతలు విప్పితే!
చిత్రం! ఆమెకు కళ్ళు లేవు!!

PC420: ఆ తర్వాత ఏమయిందో చెప్పండి.

కేశవం: ఏముంది చెప్పడానికి, ఇప్పుడు డేవిడ్‌రాజు పడిన పాట్లే అప్పుడు ఆ పోలీసులు పడ్డారు. చివరకి ఎవ్వరూ సాక్ష్యం చెప్పడానికి, శవ పంచాయతీకి రాక, పై అధికారులతో మాటపడాల్సి వస్తుందని, ఆ చుట్టుప్రక్కల వాళ్ళు జరిగింది చూసినట్లు దొంగ సాక్ష్యం రాసుకొని, స్టాక్ మీడియేటర్లతో శవపంచాయతీ జరిపించి...

డే.రా.: చట్టం రాసిన తెల్లదొర తెలివైనవాడు. సి.ఆర్.పి.సి.161 స్టేటుమెంటులో సాక్షి సంతకం కావాలని అనలేదు... అలా అని వుంటే...

PC420: చివరకి కేసు ఏమయింది...

అప్పారావు: పోలీసులు పెట్టిన సాక్షులు తిరిగిపోయారు. కేసూ కొట్టేశారు, కేసు పోయినందుకు ఎస్.ఐ.గార్కి డి.ఎస్.పి. గారినుండి ఓ చార్జి... రెండు ఇంక్రిమెంటులు కట్... అంతేనా...

కేశవం: ఇంక్రిమెంటు సంగతి నాకు తెలియదు. కేసు మాత్రం పోయింది. నా భార్య పోయింది. నేరస్తుడు మాత్రం హాయిగా వున్నాడు, ఆ విరక్తే ఈ ఆత్మహత్యకు దారితీసింది.

డే.రా.: (కేశవంతో) మా డిపార్ట్‌మెంటు మీకు ఏ విధంగానూ సహాయం చేయలేకపోయింది.

కేశవం: మీరు మాత్రం ఏం చేస్తారు, ఎస్కేపిస్టులు, బాధ్యత విస్మరించే వాళ్ళు వున్న ఈ వ్యవస్థలో... సంతోషం ఏమిటంటే నేరస్థుడ్ని ఎస్.ఐ.గారు స్టేషన్‌నుండి కోర్టువరకు సంకెళ్ళు వేసి తీసికెళ్ళారు.

గుర్నాథం: అమ్మ బాబోయ్! ఎం.ఎల్.ఎ. తమ్ముడికి సంకెళ్ళే... ఎస్.ఐ.గారు ఇంకా ఆ వూళ్ళోనే వున్నాడా?

కేశవం: లేదు... నెల తిరక్కుండా శంకరగిరి మాన్యాలకు బదిలీ... నేరస్థుడికి సంకెళ్ళు వేయడం నేరమట... దానిమీద కోర్టు తీర్పు కూడా వుందట.

అందుకని ఎస్.ఐ.గారి మీద ఎం.ఎల్.ఎ. తమ్ముడు పెట్టిన ప్రైవేటు కేసు మాత్రం ఇంకా నడుస్తోంది. బహిరంగ క్షమాపణ చెప్పకొంటేనే కేసు ఉపసంహరించుకొంటానని ఎం.ఎల్.ఎ. తమ్ముడు ఎస్.ఐ. గార్ని బెదిరిస్తున్నాడు. అది బాబు కథ.

గుర్నాధం: నేరస్థుడికి వేయకుంటే గవర్నమెంటు ఇచ్చిన సంకెళ్ళు ఇంకెవరికి వెయ్యాలి...

అప్పారావు: పోలీసులకి... ఇన్‌స్పెక్షన్‌లో పై అధికార్లకి చూపించడానికి ఆ సంకెళ్ళు. ..

డే.రా.: పోలీసు వ్యవస్థ రోజురోజుకీ బలహీనం అయిపోతున్నది.

అప్పారావు: (వ్యంగ్యంగా) ఎప్పడు బలంగా వుంది గనక ఈ పోలీసు పులి! సొతంత్రం వచ్చిన కాడ్నించి అది సర్కసు పులే!

డే.రా.: మళ్ళీ మా వ్యవస్థకి మంచి రోజులు వస్తాయి...

PC420: తప్పక వస్తాయ్...

డే.రా.: అప్పడు చూద్దురుగాని ఈ ఖాకీ పులి తడాఖా!

కేశవం: నీ ఆశ, ఆశయం మంచివే డేవిడ్‌రాజు! ప్రస్తుతం మీ ఖాకీపులికి గోళ్ళు లేవు, కోరలు లేవు, వున్నదల్లా చర్మం... దాన్ని రక్షించుకోడానికే మీకు శక్తి లేదు, మీ అధికార యంత్రాంగానికి ఆసక్తిలేదు.

అప్పారావు: (కేశవంతో, డేవిడ్‌రాజుని చూపిస్తూ) ఈళ్ళ ప్రమోషన్ల గురించి, ట్రాన్స్‌ఫర్ల గురించి రాజకీయ నాయకులి దగ్గిరకి ఎల్తారు, ఆళ్ళేమో కరివేపాకును తీసేసినట్టు తీసేస్తారు ఈళ్ళని...

డే.రా.: అలా అనకండి. ఇప్పడు డిపార్ట్‌మెంటుని నిర్వీర్యం చేసిన వాళ్ళే బాధపడేరోజు వస్తుంది. వాళ్ళే వాళ్ళ రక్షణ కోసం ఈ ఖాకీపులిని బలంగా తయారుచేస్తారు.

కేశవం: ఆ రోజు వస్తే అందరికీ సంతోషమే. రక్షకో రక్షతి రక్షితః! ముందు పదండి శవ పంచాయతీ చేద్దాం.

డే.రా.: (ఫోన్‌లో) హల్లో... హల్లో ... ఆ చెప్పవయ్యా! (ఫోన్ మౌత్ దగ్గర మూసి అప్పారావుతో) స్టేషన్ నుండి డబ్బారైటరు మాట్లాడుతున్నాడు (ఫోన్‌లో) చెప్ప ఏంటి... డి.ఐ. జి.గారు రేపు కాదు ఇవాళే వస్తున్నారా ఇక్కడికి.. అప్పడే బయలుదేరిపోయారా? ఏమిటి గెస్ట్‌హవుస్ రేపు అన్నాంగా .... సరే... సరే ఇవాళకే బుక్ చేస్తానులే... ఏమిటి ... ఊరి చివర్న ఏక్సిడెంటా...; ఇద్దరు చచ్చిపోయారా...? ట్రాఫిక్ జాం అయిందా... డి.ఐ.జి.గారు వచ్చేసరికి ట్రాఫిక్ క్లియర్ చెయ్యాలా... ఆ శవాల మీద అర్జంటుగా పంచాయతీ జరిపించాలా... కొంప మునిగింది (ఫోన్ పెట్టేసి అప్పారావుతో) డి.ఐ.జి.గారు హెడ్ క్వార్టర్స్ విడిచి అరగంట అయిందట.. ఈ వూరే వస్తున్నారట. ఊరి చివర్న నేషనల్ హైవే మీద ఓ లారీ టాక్సీ గుద్దుకొని ఇద్దరు చచ్చిపోయారట. (కంగారుగా) శవాలు రోడ్డు మీద పడి వున్నాయట. ట్రాఫిక్ జాం అయిందట. నేను వెళ్ళి ట్రాఫిక్ క్లియర్ చేసి రెండు శవాల మీద పంచాయతీ జరిపి వాటిని కోతకి పంపాలి... టైం లేదు (ఆదుర్దాగా) నువ్వు ఇక్కడ శవ పంచాయతీ జరిపించి, నా సంతకాలకి రిపోర్టు స్టేషన్‌కి పంపు... ఈ శవాన్ని P.C.420 కి ఇచ్చి పోస్ట్‌మార్టంకి పంపు... నాకు టైం లేదు... నేను అర్జంటుగా వెళ్ళాలి (కంగారుగా వెళుతుంటాడు బయటకు)

అప్పారావు: (వెళ్ళిపోతున్న డేవిడ్‌రాజుతో) ఇదిగో ఏడ్డుబాబు, అక్కడ కూడా ఫ్రెష్ మీడియేటర్లు, ఫ్రెష్ మీడియేటర్లు అని చాదస్తం చూపకు, తొందరగా పని కానియ్... నేను ఇది నూసుకొని ఎంటనే వచ్చేత్తాను. నువ్వేం కంగారుపడకు... ఆ శవాలిని కంగారుపెట్టకు. భయం లేదు... నేను వున్నానుగా...

(తెర)


# ఆశ్చర్యం!
# అయినా ఇది నిజం!!

కేవలం 93,600 రూ॥లకే అందమైన డబుల్ బెడ్‌రూం ఫ్లాట్‌ని మధ్యతరగతి ఉద్యోగస్తుల కోసం నిర్మించి ఇస్తున్నామంటే అమితాశ్చర్యంగా ఉంది కదూ: అవును ఏదైనా మన అంచనాలకి అతీతంగా ఉంటే ఆశ్చర్యపడటం మానవసహజం కానీ మాకు ఎలా సాధ్యమౌతుందో ఇక్కడ వివరించి చెప్పి మీ ఆశ్చర్యాన్ని పూర్తిగా తొలగించ ప్రయత్నిస్తాం.

స్వంత ముడి సరుకు సిమెంట్, హాల్లో బాక్స్, మొసాయిక్ టైల్స్, విండో డోర్ ఫ్రేమ్స్ మేమే తయారు చేయించడమే కాకుండా ఇతర గృహ నిర్మాణ సామాగ్రి టోకున కొని మార్కెట్ని నియంత్రిస్తున్నాం. దళారుల బెడదేలకుండా, నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీపడకుండా ఆ నాణ్యత. ధరలో మిగులు మీకే చెందడానికి పాటుపడుతున్నాం. ఇక అనేక గృహసముదాయాలు నిర్మించి అతి తక్కువ లాభాలకి హెచ్చు మందిని స్వంత ఇంటివారిని చేస్తూ గత దశాబ్దం నుండి మీకు మా సేవలందిస్తున్న సంగతి వేరే చెప్పనక్కరలేదు.

మా సంస్థలో ప్రతి అడుగునా పని చేసే యువ ఇంజనీర్లు వారి సాంకేతిక పరిజ్ఞానం కార్యదీక్షలను జోడించి నిర్మాణంలో నవ్యతా, నాణ్యతా లోపానికి తావు లేకుండా చేస్తున్నారనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. ఇందుకు తార్కాణం **జనప్రియా అపార్ట్‌మెంట్స్** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ మియాపూర్ వద్ద నిర్మిస్తున్న అతి పెద్ద గృహ సముదాయం ఇందులో 450 ఫ్లాట్ల నిర్మాణం పూర్తైంది. అందులో 400 ఫ్లాట్లు అప్పుడే బుక్ అయినాయి, 50 ఫ్లాట్లలో స్వంతదారులు సుఖజీవనం చేస్తున్నారు. ఇంకా 50 ఫ్లాట్లు మీరు నేడే స్వంతం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ 2 Bed Room ఫ్లాట్స్ ధర కేవలం రూ. 93,000 మాత్రమే ఇది మా అనుభవ నైపుణ్యానికి మరో మచ్చుతునక.

గతంలో మేం నిర్మించిన సరూర్‌నగర్, వనస్థలిపురం, మెహదీపట్నంలలోని వెయ్యి ఇళ్ళు, ఫ్లాట్లు మా కృషికి నిలువుటద్దాల్లా నిలచిన నిదర్శనాలని మీరే ఒప్పుకుంటారు.

గత విజయానుభవంతో మీకోసం చేస్తున్న మరో వినూత్న సాహసం **ఇండిపెండెంట్ ఫ్లాట్ హౌసెస్.** 700 Square Feet లోని టూ బెడ్ రూం, టూ టాయిలెట్స్, కిచెన్, డ్రాయింగ్ రూం కేవలం 1,30,000ల నుండి 1,50,000 మాత్రమే.

**జనప్రియానగర్**, (మియాపూర్) జనప్రియ అపార్ట్‌మెంట్స్ పక్కన 1000 **ఇండిపెండెంట్ ఫ్లాట్ హౌసెస్, జనప్రియా ఎంక్లేవ్**, కామినేని హాస్పిటల్, L.B. నగర్ రింగ్ రోడ్ దగ్గరలో 500 **ఇండిపెండెంట్ ఫ్లాట్ హౌసెస్** నిర్మిస్తున్నాం. **ఫ్లాట్లకన్నా ఎంతో మిన్న ఇండిపెండెంట్ ఫ్లాట్ హౌసెస్.** ఎందుకంటే ఇండిపెండెంట్ గేట్‌తో కాంపౌండ్‌వాల్, వాటర్, ఎలక్ట్రిసిటీ అన్నీ ఇక్కడ మీ సొంతం.


**హౌసింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ నుండి మీరు ఋణం పొందడానికి మా సంస్థ అందించే సహకారం ఉచితం.**

**కేవలం రూ. 5000/- మాత్రమే అడ్వాన్సు చెల్లించి ఓ ఇండిపెండెంట్ ఫ్లాట్ హౌస్‌ని నేడే మీ సొంతం చేసుకోండి.**

మీ కోసం అతి తక్కువ ధరలో ఇళ్ళు నిర్మించి ఇవ్వడానికి హెచ్చు టర్నోవర్ తక్కువ లాభం అనే సూత్రాన్ని పాటిస్తూ, మీరు నిండు నూరేళ్ళూ సుఖజీవనం సాగించాలనే ధ్యేయంతో అదే మాకు అక్షర లక్షలుగా, లక్ష్యంగా భావిస్తున్నాం. రాష్ట్రగవర్నర్ చేతుల మీదుగా మా కృషికి గుర్తింపుగా మేమందుకున్న **స్వర్ణపతకం** మా పట్ల మీకున్న ఆదరణే తప్ప మరోటి కాదు.

**సొంత ఇల్లు తీరని కోరిక కాదు మా ద్వారా ఎంతో సులభం** అని చెబుతున్న మేము మీ ఆశీస్సులు, అండదండలతో ఆ నినాదాన్ని నిజం చేయగలమన్న ధైర్యం మాకుంది. అలాగే "**అద్దె ఇల్లు ఎందుకు! దండగ ఇంజనీర్స్ సిండికేట్ ఉండగ**" అని ఢంకా బజాయించి చెబుతున్న మేము సర్వదా మీకు అలుపెరుగని సేవలందిస్తామని అందుకు మీ సహకార హస్తాన్ని కోరుకుంటూ . . .

మీ



Er. కె. రవీందర్ రెడ్డి, B. Tech (Civil), MIE, MIGS.,
మేనేజింగ్ డైరెక్టర్.

ENGINEERS SYNDICATE

*Office :*

*4–1–2/4,*
ఇడెన్ గార్డెన్స్,
రాంకోట్, హైద్రాబాద్.

*3–6–115,*
హిమాయత్ నగర్,
హైద్రాబాద్.

సంప్రదించండి:

Phones: 230202 / 230909

*Office :*
నందనందన్ రెడ్డి, B. Tech.
*Marketing Engineer*

*Site :*
అశోక్ కుమార్, B. Tech.
*Sales Engineer*

EDITZEN ADS